


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 19 | వెల : 4 | బుధవారం 01 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

## రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

**యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం**

**సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**



**హైదరాబాద్,డిసెంబర్31:**తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం చర్చించనున్నారు.

## 'సమిష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం

### కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ



**న్యూఢిల్లీ,డిసెంబర్31:** నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజ యాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమిష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025 లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజ యాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

## ఫార్ములా-ఈ రేసు కేసులో విచారణ

### తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

### మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు



**హైదరాబాద్,డిసెంబర్31:** ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది.

# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

**నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష**

**ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు**

**దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు**

**అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,డిసెంబర్31:** తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళుతున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ అని, ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెల్మాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు.

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

## అప్పడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ




**హైదరాబాద్,డిసెంబర్31:**సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్‌బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి బయలుదేరనున్నాయి.

# భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



**హైదరాబాద్, డిసెంబర్ 31 :** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్‌డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

**డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు**



**హైదరాబాద్, డిసెంబర్ 31 :** పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభు త్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీ శ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం.

# కేటిఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు**



**హైదరాబాద్,డిసెంబర్31:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్ల క్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు ఇచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# క్రీడా రంఘానికి హనుమకొండ కేంద్రంగా నిలుస్తుంది

**మౌళిక వసతులు, అభివృద్ధి కోసం కృషి చేస్తా..**
**ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రాఖ్యతలు తీసుకురావాలి...**
**జె ఎన్ ఎస్ స్టేడియంలో రెజ్లర్ , వ్రేష్ఠలింగ్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని..**





**జె ఎన్ ఎస్ స్టేడియం, హనుమకొండ.**క్రీడా రంఘంలో హనుమకొండ అన్ని విధాలుగా సౌకర్యాలు ఉన్నాయని, క్రీడా కేంద్రంగా హనుమకొండ అభివృద్ధి చెందుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ స్టేడియంలో జరుగుతున్న అథ్లెటిక్స్ టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. స్టేడియంలో జరుగుతున్న బాలిక, బాలుర 1500మీటర్ల పరుగుల పందెం,లాంగ్ జంప్ క్రీడాలను జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా రంఘం అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యుడిగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.క్రీడాలా పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రాఖ్యతలు తెచ్చుకోవాలని ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, స్థానిక నాయకులు, క్రీడా కారులు, కోచ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరుకున్న స్వచ్ఛభారత్ కార్మికుల నిరసన..




**వరంగల్:** తమ డిమాండ్లను ప్రభుత్వం అమలుపరిచే వరకు నిరసన విరమించేది లేదంటున్న కార్మికులు..బల్దియా ప్రాంగణంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసుల ముందస్తు బందోబస్తు.. శాంతియుతంగానే పోరాడుతామంటున్న స్వచ్ఛభారత్ డ్రైవర్ కార్మికులు..

## 31 రాత్రి వేడుకలకు వరంగల్ పోలీసుల ఆంక్షలు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్..

**వరంగల్:** 31 స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించబడుతుంది..రాత్రి సమయంలో మద్యం విందులకు పోలీస్ శాఖ నిషేధం తెలిపింది..డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి వాహనాలు సీజ్ చేయడంతోపాటు కఠిన శిక్షలు..నగరంలోఎలాంటి ఈవెంట్స్ కు అనుమతి లేదు..మైనర్ పిల్లలు డ్రైవ్ లో దొరికితే వాహన యజమానులు జైలుకే..వరంగల్ సబ్ డివిజన్ లో మొత్తం 13 చోట్ల పోలీసులు తనిఖీలు నిర్వహించనున్నారు..డీజెలకు,క్రాకర్స్ కు అనుమతి లేదు..మొత్తం వరంగల్ సబ్ డివిజన్లో 300 మంది పోలీసులు బందోబస్తులో ఉండనున్నారు..ఎలాంటి అల్లర్లకు పాల్పడిన,వేడుకలు జరిపిన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్..

## నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు ఇంతేజార్ గంజి పోలీసు వారి సూచనలు




**వరంగల్:** అడుగడుగునా వెహికల్ చెకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది కావున అందరు జాగ్రత్తగా ఉండగలరు. మోటార్ సైకిల్స్ పై Rash డ్రైవింగ్ Tripple Driving% చేస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో మరియు రోడ్ల మీద నూతన సంవత్సర వేడుకలు జరుపడం లేదా డిజె లు, సౌండ్ సిస్టమ్ పెట్టడం నిషేధం.రాత్రి వేళల్లో ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది.రాత్రి వేళలో రోడ్ల మీద మరియు బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడడం మరియు మద్యం సేవించడం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయి. ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ పోలీసు నిఘా బందోబస్తు ఉంటుంది కావున అందరు జాగ్రత్తగా ఉండగలరు.

మైనర్ ( Below 18 yrs ) డ్రైవింగ్ పై చాలా కఠినమైన చర్యలు ఉంటాయి

## మహిళా ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో అక్రమ సంబంధం పెట్టుకున్న టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ



నల్గొండ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జాల మహేందర్ గత రెండేళ్లుగా ఎక్సైజ్ కానిస్టేబుల్ వసంతతో అక్రమ సంబంధం పెట్టుకొని, తమను హత్య చేయాలని చూస్తున్నాడని భార్య జ్యోతి ఆందోళన

ఎస్ఐ మహేందర్ తనను పెళ్లి చేసుకొని, ఇద్దరు పిల్లలు కని వదిలేసి.. గత రెండేళ్లుగా వసంతతో అక్రమ సంబంధం పెట్టుకొని, వేరు కాపురం పెట్టాడని వాపోయిన జ్యోతి

తమ కుటుంబం మొత్తానికి కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వండి, లేదంటే న్యాయం చేయండంటూ కలెక్టర్‌ను వేడుకున్న ఎస్ఐ మహేందర్ భార్య జ్యోతి..

# ఫలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మంత్రి కొండా సురేఖల కృషి

**త్వరలో వరంగల్ స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలనీలో వున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ లకు నూతన బిల్డింగ్ నిర్మాణం**
**ఇచ్చిన మాటకు కట్టుబడి కొత్త భవన నిర్మాణానికి కృషి చేసిన మురళీధర్ రావు గారు**
**మంత్రి కొండా సురేఖ గారి చొరవతో త్వరలో సాకారమవనున్న విద్యార్థుల కల**
**రూ. 5.98 కోట్ల సిఎస్ఆర్( కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి) నిధులతో రూపుదాల్చనున్న నూతన భవనం**
**అంచనా ప్రణాళికలను సిద్ధం టిజిఈడబ్ల్యుఐడిసి**
**హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**
**సెక్రటేరియట్ లో మంత్రి సురేఖ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శరద్బుతి, హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్**







మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా మురళీధర్ రావు గారి ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లా స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలనీలో వున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ లకు త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ ను తనిఖీ చేసిన మురళీధర్ రావు గారు 70 ఏళ్ళకు పైగా సేవలందిస్తూ వస్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. గోడలు, తరగతి గదులు మన్నికను కోల్పోయి, పెచ్చులూడి, వర్షపు నీటి నిల్వతో దుస్థితికి చేరుకున్న తీరును, విద్యార్థుల పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకుని, పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులను కష్టాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే శ్రీమతి కొండా సురేఖ గారు స్వయంగా దృష్టి సారించి, కార్యాచరణను ప్రారంభించారు. ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి) ద్వారా సమీకరించి, త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకుగాను కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు, హై స్కూల్ నిర్మాణానికి రూ. 1.48 కోట్లతో మొత్తం రూ. 5.98 కోట్లతో వీటి కోసం నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అంచనా ప్రణాళికలను సిద్ధం చేసింది. సిఎస్ఆర్ నిధులను సమీకరించిన వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొత్త బిల్డింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరనుండటంతో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు నెలల్లోనే నూతన బిల్డింగ్ నిర్మాణానికై మడమతిప్పకుండా కృషి చేసి, తమ కలను సాకారం చేసిన మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు, మంత్రి సురేఖ దంపతులకు విద్యార్థులు, వరంగల్ తూర్పు ప్రజలు రుణపడి వుంటారని వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూతన బిల్డింగ్ నిర్మాణం దిశగా కార్యాచరణను వేగవంతం చేసినందుకుగాను ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శరద్బుతి, హై స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ కుమార్ హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో మంత్రి కొండా సురేఖ గారిని వారి కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు, వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూనే వుంటామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దే దిశగా పట్టుబట్టి ఒక్కో అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతూ, వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం అయ్యేలా శ్రమిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# తెలంగాణలో 200 కొత్త గ్రామ పంచాయతీలు.!!

### పంచాయతీ ఎన్నికలకు ముందే ప్రకటించే చాన్స్ కొత్త వాటి కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి వినతులు




**హైదరాబాద్ :** రాష్ట్రంలో మరో 200 కొత్త గ్రామ పంచాయతీలు (జీపీ) ఏర్పాటు కాబోతున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర సర్కారు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. పంచాయతీ ఎన్నికలకు ముందే కొత్త పంచాయతీల జాబితా ప్రకటించి, పాతవాటితో పాటే ఎన్నికలకు వెళ్లే అవకాశముంది. కొత్త జీపీల్లో అత్యధికంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు లాంటి ఏజెన్సీ జిల్లాల్లోనే ఉన్నాయని సమాచారం. కాగా.. ఆయా జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీ రాజ్ శాఖకు అంతకుముందు వినతులు వెల్లువెత్తాయి. కొత్త జీపీలపై ఎన్నికల ముందు హామీ ఇచ్చామని, ఎలాగైనా ఏర్పాటుచేసి తీరాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీంతో అందరి నుంచి ప్రపోజల్స్ తీసుకున్న పంచాయతీ రాజ్శాఖ.. జనాభా, దూరం తదితర పారామీటర్ల ఆధారంగా సుమారు 200 కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఓకే చెప్పింది. తక్కువ జనాభా ఉండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారం అందించింది.తక్కువ జనాభా ఉండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారం అందించింది.

### పాత జీపీలతోపాటే ఎన్నికలు

కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత ప్రభుత్వం కొత్త జీపీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. కాగా, రాష్ట్రంలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాత జీపీలతో పాటు కొత్తగా ఏర్పాటు అవుతున్న మరో 200 జీపీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త పంచాయతీల్లో వార్డులు, ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నారు. తాజాగా 200 పంచాయతీలను ఏర్పాటు చేస్తే మొత్తం రాష్ట్రవ్యాప్తంగా జీపీల సంఖ్య 13,191 కు చేరుకుంటుంది.

**350 కనీస జనాభా నిబంధనతో సమస్యలు**

ఏజెన్సీ గ్రామాల్లో పలు గ్రామాలు పంచాయతీలకు దూరంగా ఉండడం వల్ల పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. అభివృద్ధి విషయంలో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని గూడాలు, తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన అభ్యర్థుల ముందు ఇదే డిమాండ్ పెట్టారు. తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ నిలుపుకునే అవకాశం రావడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఎన్నికలకు ముందే పంచాయతీలను ఏర్పాటు చేస్తే పార్టీకి కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చెప్తున్నారు. కాగా.. గూడేలు, తండాలు, అనుబంధ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటుచేస్తే దూరభారం తగ్గుతుంది. కేంద్ర, రాష్ట్రం నుంచి ప్రత్యేక ఫండ్స్ రావడం వల్ల అభివృద్ధి చెందే అవకాశముంది. అయితే.. 350 జనాభా నిబంధన పలువురికి అడ్డంకిగా మారింది. తాము పెట్టిన ప్రపోజల్స్లో ఏ ఒక్క గ్రామాన్ని కూడా తొలగించవద్దని, అవసరమైతే 350 కనీస జనాభా నిబంధనను మార్చయినా అన్నింటికీ ఓకే చెప్పాలని ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు.

## ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో కేలండర్ ఆవిష్కరించిన శాసన సభ్యులు

### కొలికపూడి శ్రీనివాసరావు







**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందిఈ కార్యక్రమానికి తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా త్రీడీ క్యాలెండర్ ఆవిష్కరించిన కొలికపూడి ఫోటోతో కూడిన ఫ్రేమ్ తో ఉన్న కేలండర్లను ఆర్య వైశ్య పెద్దలు బహుకరించటం జరిగింది ,అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా ముందుగా శాసన సభ్యులతో కేకును కట్ చేయటం జరిగింది ,ఈ సందర్భంగా పట్టు శాలువాలతో సన్మానించటం జరిగింది,ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గం శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని అక్కడికి వచ్చిన వారికి తెలిపారుప్రమాదవశాత్తు సభ్యత్వం ఉన్న తెలుగుదేశం కార్యకర్త కానీ అభిమానులు గాని చనిపోతే ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఇలాంటి సౌలభ్యం ఇతర పార్టీలలో లేదని ఈ అవకాశాన్ని ప్రతి రోజూ వినియోగించుకోవాలని తెలిపారు కొలికపూడి శ్రీనివాస్ గారికి సన్మానం చేసిన ఆర్యవైశ్య పెద్దలు సంఘం నాయకులు అయిన ఆర్యవైశ్య పెద్దలు కుకడపు వెంకటనాగేశ్వరరావు (వైభవ్ జ్యువలరీ) తెలుగుదేశం పార్టీ నాయకులు 7వ వార్డు సభ్యులు అనుమోలు శివ బాజీ,ఆర్య వైశ్య మండల అధ్యక్షులు కంభంపాటి బదరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ శకావత్ కు డాక్టర్ పిసి. రాయలు స్వాగతం



**తిరుపతి,డిసెంబర్ 31 (న్యూస్9 ప్రతినిధి)** మంగళవారం తిరుపతి మరియు తమిళనాడు అధికారిక పర్యటన నిమిత్తం కేంద్ర సాంస్కృతిక,పర్యాటక శాఖామంత్రి గజేంద్ర సింగ్ శకావత్ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్,రూరల్ డెవలప్మెంట్ అండ్ పి ఆర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,ఎం ఎస్ ఎం ఈ(రాజ్య భాష), ఏర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు డాక్టర్ పిసి.రాయులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

## హైందవ శంఖారావం బహింగసభకు ప్రతీ ఊరి నుండి హిందువులంతా తరలివచ్చి విజయవంతం చేయ్యాలి..

**అడబాల దుర్గాప్రసాద్ అల్లూరి సీతారామరాజు వేషధారణతో మహా పాదయాత్ర చేస్తున్న అడబాలకు ఈతకోటలో ఘన స్వాగతం లభించింది**





రా వు ల పా లెం . వి ాం ద ా దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిచాలని రక్షణ సమాజ సంరక్షణ కోసం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5 వ తేదిన విజయవాడ సమీపంలో కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ స్థలంలో జరగనున్న హైందవ శంఖారావానికి తరలిరావాలని అడబాల దుర్గాప్రసాద్ కోరారు రాయవరం మండలంలోని సోమేశ్వరంకు చెందిన ఆయన అల్లూరి సీతారామరాజు వేషధారణతో హైందవ శంఖారావం సభకు హిందూ బంధువులు అందరు కలిపి తరలిరావాలని కోరుతూ యాత్ర చెపట్టారు సోమవారం మూడో రోజున మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని శ్రీకనకదుర్గమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు చేరుకుని రాత్రి నిద్ర చేశారు మంగళవారం ఉదయం ఆలయ కమిటీ ఛైర్మన్ వెలుగట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంధ్రోతు వీరగోవిందరావు నాలాగో రోజు అడబాల యాత్రను ప్రారంభించారు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతు మన దేశం హిందూదేశంమన్నారు భారతదేశం గొప్పతనం పేరు ప్రతిష్ఠ మన సంప్రాదాయాలు మన సనాతన ధర్మంను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు వేల సంవ్సరాల నుండి ప్రధానంగా ఆచరిస్తు వస్తున్న మన హిందూమతం మన దేశానికి మూలాధారమని దేవాలయాలు మన పూర్వీకులు నిర్మించిన. సంపాదించి ఇచ్చిన దేవాలయాలు ఆస్తులు వస్తువులు భూములు ధనం బంగారం వెండి వజ్ర వైడూర్యములు దేవుళ్ళకి అలంకరణ నిమిత్తం ఎన్నో విలువైనవి ఉన్నాయని దేవాలయాల సంపదలను దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు దేవాలయాల పరిరక్షణ కోసం మహా పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు హిందూ సమాజం స్వతంత్రంగా దేవాలయాలను నిర్వహించుకున్న నాడు హిందూ ఆలయాలను ధార్మిక విశ్వసాలను పవిత్రను కాపాడబడతాయాన్నారు ఐదోవ తేదిన జరిగే హైందవ శంఖారావం సభకు ప్రతీ ఊరి నుండి హిందువులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నానవరపు రాధ,యర్రంశెట్టి సత్యనారాయణ (కాసు), జానిపిరెడ్డి వెంకట సురేష్, మానే ప్రసాద్. ఈరీ నాగరాజు. పలువురు మహిళలు హిందువులు తదితరులు పాల్గొన్నారు

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ మళ్లీ డౌన్.. నెలలో ఇది మూడోసారి..!



**హైదరాబాద్ :**'ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరో సారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరా యించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు.కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది.వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు.కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

## నిన్న మద్యం ఆదాయం రూ. 402 కోట్ల 62 లక్షలు.. ఇవాళ మరింత పెరగనున్న లిక్కర్ అమ్మకాలు



**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్‌డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీ హైకోర్టులో పేర్నినానికి ఊరట.. తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశం



**అమరావతి :** మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన కీలక నాయకుడు, మాజీ మంత్రి పేర్నినానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. నానిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశిస్తూ తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.రేషన్ బియ్యం మాయం కేసులో మంగళవారం బందరు తాలుకా పోలీసులు పేర్నినాని ఏ6 నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది. అతడిని ఏ క్షణంమైనా అరెస్టు చేయవచ్చని పుకార్లు రావడంతో ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్‌లో ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం పేర్నినానికి ఊరట కలిగించింది.ఇప్పటికే రైస్ గోదాం నుంచి మాయమైన బియ్యం కేసులో పేర్నినాని భార్య జయసుధను ఏ1 కేసు నమోదు చేయగా ఆమె కోర్టును ఆశ్రయించడంతో ఆమెకు కూడా కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా ఇదే కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురిని నిన్న రాత్రి మచిలీపట్నం స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది. నిందితులుగా ఉన్న మేనేజర్ మానస తేజ్‌ను, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లర్ బొర్రాన ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగారావుకు రిమాండ్ విధించారు.

## కొత్త ఏడాది వేళ.. పేరు మార్చుకున్న ఎలాన్ మస్క్..!



**హైదరాబాద్ :**ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ తన పేరును మార్చుకున్నారు. తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన ఎక్స్ తన పేరును మస్క్‌కు బదులుగా 'కేకియస్ మాక్సిమస్' మార్చుకున్నారు. ఇది చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. ఆ పేరుకు అర్థం ఏంటా..? అని ఆరా తీయడం మొదలుపెట్టారు. అయితే, కేకియస్ అనేది ఓ క్రిప్టో కరెన్సీ టోకెన్. పలు బ్లాక్ చెయిన్ ప్లాట్‌ఫామ్స్‌లో ఇది అందుబాటులో ఉంది.కాగా, ఎలాన్ మస్క్ ఇటీవలే ఓ అరుదైన రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు.
మస్క్ వ్యక్తిగత సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అ ధిగ˘మించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

## హైవేపై కూలిన ఐరన్ బోర్డు.. 50కిపైగా కార్లకు పంచర్.. భారీగా ట్రాఫిక్ జామ్



**ముంబై:** మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్ పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ప్లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు విరిగిపడింది. దీంతో సుమారు 50కిపైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు.సమృద్ధి మహామార్గ్‌ను నాగ్‌పూర్-ముంబై మధ్య నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత సీఎం ఫడ్నవీస్ కళల ప్రాజెక్టుగా పేర్కొంటారు. ఇప్పటికే ఈ ఎక్స్‌ప్రెస్ వేలో రెండు దశలు పూర్తయ్యాయి. దీంతో 600 కిలోమీటర్లు అందుబాటులోకి వచ్చినట్లయింది. అయితే డిజైన్ లోపాలతో హైవేపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

## రిటైర్ అయ్యే కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగికి..
# పూలమాల కూడా కరువేనా?

**-కాకిలా మాడిపోతున్న మా కుటుంబాలకు భరోసా ఏది?**
**-ఇకనైనా మా బతుకులకు భరోసా కల్పించండి**
**-ప్రభుత్వానికి కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగి వేడుకలు**

**తిరుపతి,డిసెంబర్ 31 (న్యూస్9 ప్రతినిధి)**



ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేసి ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న వారికి కనీసం పూలమాల కూడా కరువైందని ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.60 అడుగుల ఎత్తులో 60 సంవత్సరాల వయసు వరకు పనిచేస్తున్నటువంటి ఒక విద్యుత్ కార్మికుడు రిటైర్ అవుతుంటే..ఒక పూలమాల కూడా గుర్తింపు కోసం అడగలేని దైన్య స్థితిలో ఉండడం శోచనీయమన్నారు. ఒక ఇంజనీర్గా జీవితాన్ని ప్రారంభించి 60 సంవత్సరాల వరకు అదే స్థానంలో పని చేస్తూ రిటైర్ అవుతున్న ఒక షిఫ్ట్ ఇంజనీర్ విద్యుత్ కార్మికుడే. విద్యుత్ స్తంభాలకు కాకుండా రాలిపోతున్నా,నిత్యం డేంజర్ బోర్డుతో కుస్తీ పడుతూ,హుదూద్ తుఫాను,తితిలి తుఫాను,కరోనా లాంటి కష్టకాలంలో సైతం తన గుర్తింపు కోరుకోని అభాగ్యుడూ విద్యుత్ కార్మికుడేనన్నారు.ఒక కంప్యూటర్ ఆపరేటర్ నిత్యం జీవితకాలం ఆఫీస్ ఆఫీస్ అంటూ.. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్నామనే ఆలోచనతో భార్యాభర్తలను అర్ధాకలితో, తల్లిదండ్రులకు వైద్యం చేయించలేని ఒక అమాయకుడు,ప్రజలకు ఇంజనీర్లకు మధ్య వారధిగా నిలబడి సేవ చేయడం తప్ప గుర్తింపు కోరుకోని అభాగ్యుడు ఓ విద్యుత్ కార్మికుడేనని బాధపడ్డారు.బొగ్గుతో కరెంటు తయారు చేయడం తెలుసు చీకట్లో ఉన్న ప్రజలకు వెలుగునివ్వడం తెలుసు. కానీ తను నమ్ముకున్న కుటుంబానికి వెలుగునివ్వలేని ఓ చేతగాని వ్యక్తి విద్యుత్ కార్మికుడు అని వాపోయారు.తమ విధి నిర్వహణ కాలం మొత్తం సంస్థ నిబంధనలు కట్టుబడి ప్రజలకు సేవ చేస్తున్న విద్యుత్ కార్మికులకు సరైన గుర్తింపు లేకపోతే అంతకన్నా దౌర్భాగ్యం ఇంకేముంది అని విద్యుత్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు.తమకు వచ్చే తక్కువ వేతనంతో భార్యాబిడ్డలను పోషించుకుంటూ, తల్లిదండ్రులకు వైద్యం చేయించుకుంటూ జీవితాన్ని నెట్టుకొస్తున్న తమలాంటి బతుకులు గుణపాఠంగా ప్రతి విద్యుత్ కార్మికుడు గుర్తించుకోవాలని కోరుతున్నానని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు స్పందించి తమ బతుకులకు వెలుగులు,అలాగే తగిన గుర్తింపు ఇవ్వాలని సుధాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఉదయం వీటిని తినండి.. షుగర్ లెవల్స్ అసలు పెరగవు..



**హైదరాబాద్ :** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం దయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. చాలా మంది టైప్ 2 దయాబెటిస్ బారిన పడుతున్నారు. ఒకప్పుడు కేవలం వృద్ధాప్యంలో ఉన్నవారికే దయాబెటిస్ వచ్చేది. కానీ నేటి తరుణంలో యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక అంచనా ప్రకారం 2025 పూర్తయ్యే వరకు ప్రపంచ దయాబెటిక్ రోగులలో 80 శాతం మంది భారత దేశంలోనే ఉంటారని వెల్లడైంది. ఇక దయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. శారీరక శ్రమ చేయకపోవడం ప్రధాన కారణం అయితే ఆహారం ఇంకో ముఖ్య కారణం అని చెప్పవచ్చు. నేటి బిజీ యుగంలో చాలా మంది బయటి ఫుడ్‌కు, జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. దీర్ఘకాలంలో ఇది దయాబెటిస్‌ను తెచ్చి పెడుతోంది. ఆహారంలో మార్పులు చేసుకుంటే దయాబెటిస్‌ను వెనక్కి మళ్లించడం పెద్ద కష్టమేమీ కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఇడ్లీ, దోశ, పూరీ వద్దు..మనం తింటున్న ఆహారాల్లో చాలా వరకు కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటున్నాయి. అలాగే రీఫైన్డ్ ఆయిల్, రీఫైన్డ్ కార్బొహైడ్రేట్లు, మైదా వంటి వాటిని చాలా మంది తింటున్నారు. నూనె పదార్థాలను కూడా తింటున్నారు. ఇవన్నీ దయాబెటిస్‌ను తెచ్చి పెడుతున్నాయి. ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. కానీ ఫైబర్ లేని జంక్ ఫుడ్‌ను తింటున్నారు. ఇది కూడా దయాబెటిస్ వచ్చేందుకు కారణం అవుతోంది. ఇక సాధారణంగా మనం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో ఇడ్లీ, దోశ, పూరీ వంటివి తింటుంటాం. కానీ వీటిల్లో రీఫైన్డ్ చేయబడిన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది దయాబెటిస్ వచ్చేందుకు కారణమవుతుంది. కనుక ఉదయం తీసుకునే ఆహారం ఆరోగ్యవంతమైనది అయి ఉండాలి.తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ ఆహారాలు..˘క్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ ఉండే ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే దయాబెటిస్‌ను అరికట్టవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం తినే ఆహారంలో పిండి పదార్థాలు తక్కువగా ఉండేలా చూడాలి. ప్రోటీన్లు, కొవ్వులు ఎక్కువగా ఉండేలా చూడాలి. దీని వల్ల షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. దీంతో దయాబెటిస్ నివారించబడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా కోడిగుడ్లు, పండ్ల రసాలు, పండ్లు, గ్రీన్ సలాడ్ వంటి ఆహారాలను తినాలి. ఇక సాధారణ ఆయిల్‌కు బదులుగా ఆలివ్ నూనెను వాడితే మంచిది. దీని వల్ల శరీరంలో క్యాలరీలు చేరవు. ఇది బరువు పెరగకుండా చూస్తుంది. బరువు నియంత్రణలో ఉండేలా సహాయ పడతుంది. అదేవిధంగా టమాటాలు, కొత్తిమీర, హెర్బల్ టీ వంటి ఆహారాలను తీసుకుంటే దయాబెటిస్‌ను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.కోడిగుడ్లు..అయితే సాధారణంగా కోడిగుడ్లు అంటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని చాలా మంది నమ్ముతారని, కానీ ఇందులో ఎంతమాత్రం నిజం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజుకు ఒక కోడిగుడ్డును తినడం వల్ల లాభమే కానీ నష్టం ఉండదని అంటున్నారు. కోడిగుడ్లలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. అధిక బరువు తగ్గేలా చేస్తాయి. శరీం˘లోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అందుకని ఉదయం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకుంటే దాంతో షుగర్ వ్యాధి జీవించవచ్చు.

## రైతులనే దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ రాబందులు..
## రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్



**హైదరాబాద్ :** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుంది. మరి ముఖ్యంగా అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తోంది రేవంత్ సర్కార్. రైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వరి ధాన్యం తూకం విషయంలో రైతులను మోసం చేస్తున్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేస్తూ దోపిడీకి తెరలేపారు. అన్నదాతకు జరుగుతున్న మోసాలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! హెచ్చరించారు.

## రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు.. ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన గుడివాడ అమర్‌నాథ్



ఏపీ :ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ( ఏడీఆర్ ) ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్ పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు.వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులు వేయలని దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# యెమెన్‌లో కేరళ నర్సుకు దక్కని ఊరట.. ఉరి తప్పే మార్గం లేదా..
# స్పందించిన భారత విదేశాంగ శాఖ

**హైదరాబాద్ :** యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలి ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియ కు ఆ దేశ అధ్యక్షుడి కరుణ దక్కలేదు. ఆమె పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను యెమెన్ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి తిరస్కరించారు. దాంతో ఆమెకు మరణశిక్షకు అధ్యక్షుడి ఆమోదం లభించినట్లయ్యింది. అయితే నర్సు మరణిశిక్షకు ఆమోదం తెలిపిన అధ్యక్షుడు.. ఆ శిక్ష అమలుకు మాత్రం నెల రోజుల గడవు ఇచ్చారు.నిమిషా ప్రియ 2017లో తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసి హతమార్చినట్లు కేసు నమోదైంది. అనంతరం పోలీసుల విచారణలో ఆమె హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. దాంతో ట్రయల్ కోర్టు 2018లో నిమిషాకు ఉరిశిక్ష విధించింది. దానిపై నర్సు నిమిషా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సుప్రీంకోర్టు కింది కోర్టు తీర్పునే సమర్థించింది. దాంతో నిమిషా ప్రియ యెమెన్ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరింది. తాజాగా యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే ఉరిశిక్ష అమలుకు నెల రోజుల



సమయం ఇచ్చారు. ఈ పరిణామాలపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. యెమెన్‌లో నిమిషా ప్రియా మరణశిక్ష అంశం తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. శిక్ష నుంచి ప్రియను బయటపడేయటానికి ఆమె కుటుంబం చేస్తున్న ప్రయత్నాలు, పడుతున్న ఆవేదనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు.నిమిషా ప్రియను ఉరిశిక్ష నుంచి తప్పించడానికి ఆమె కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్షను తిరస్కరిండం దిగ్భ్రాంతికి గురిచేసిందని జైశ్వాల్ పేర్కొన్నారు. కేరళలోని పాలక్కడ్ జిల్లాకు చెందిన నిమిషా ప్రియ ఉపాధి కోసం 2014లో భర్త, కూతురితో కలిసి యెమెన్‌కు వెళ్లారు. ఆర్థిక కారణాలవల్ల భర్త థామస్, కూతురు కొద్ది రోజుల్లోనే స్వదేశానికి వచ్చారు. ప్రియ మాత్రం అక్కడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ.. ఏడాది తర్వాత సొంతంగా క్లినిక్ ఏర్పాటు చేసుకోవాలని భావించింది.అందుకోసం తన భర్త స్నేహితుడైన తలాల్ అబ్దో మహదీ సహాయం కోరింది. అక్కడ విదేశీయులు ఏదైనా సొంత వ్యాపారం లేదా సంస్థ ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే లైసెన్స్ పొందాలంటే యెమెన్ జాతీయులు హామీ ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆమె తలాల్ సాయం కోరింది. ఈ క్రమంలో నిమిషా ప్రియ పాస్‌పోర్టును తన దగ్గర పెట్టుకున్న తలాల్ అబ్దో.. ఆ తర్వాత దాన్ని తిరిగి ఇచ్చేందుకు నిరాకరించాడు. దాంతో నిమిషా తన పాస్‌పోర్టును తిరిగి తీసుకోవడం కోసం అతడికి మత్తుమందు ఇచ్చి హత్యచేసింది.

# జుట్టు రాలే సమస్య మిమ్మల్ని వేధిస్తోందా..
# తమలపాకులతో చక్కటి పరిష్కారం..!

**హైదరాబాద్ :** ఉరుకులు, పరుగుల జీవితాలు.. కాలుష్యం, ఆహారపు అలవాట్ల కారణంగా చిన్న వయసులోనే చాలామంది జుట్టు రాలే సమస్యలతో బాధపడుతున్నారు. చలికాలంలో ఈ సమస్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య పరిష్కారం కోసం చాలా మంది భారీగా ఖర్చు చేస్తుంటారు. ఆయన ఫలితం లేక ఆవేదన చెందుతుంటారు. అయితే ఎలాంటి ఖర్చు లేకుండా కొన్ని సహజ పద్ధతుల ద్వారా జుట్టును సంరక్షించుకునే అవకాశం ఉంది. జుట్టు రాలడాన్ని అరికట్టడంలో, జుట్టుకు సంబంధించి ఇతర సమస్యలను దూరం చేయడంలో తమలపాకులు బాగా పనిచేస్తాయి. అదెలాగో ఇప్పుడు చూద్దాం..తమలపాకులు జుట్టు ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తాయి. తమలపాకుల్లో విటమిన్ ఎ, సి, బి1, బి2, పొటాషియం, థయామిన్, నియాసిన్, రైబోఫ్లేవిన్, కొవ్వు ఆమ్లాలు, ఖనిజాలు లాంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని, చిట్లడాన్ని నివారిస్తాయి. తమలపాకులను ఉపయోగించడం ద్వారా తలలో దురద, తెల్ల జుట్టు సమస్య కూడా నయమవుతుంది. సమస్య పరిష్కారం కోసం తమలపాకులను ఎన్ని రకాలుగా వినియోగించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం..తమలపాకుల నీటితోతమలపాకుల నీరు జుట్టు సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. తమలపాకుల నీటిని తయారు చేయడానికి 15



నుంచి 20 తమలపాకులను ఒక పాత్రలో వేసి మరిగించాలి. తర్వాత ఆ నీటిని వడకట్టి చల్లార్చాలి. ఆ నీటితో జుట్టును వాష్ చేసుకోవాలి. అనంతరం తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. తమలపాకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు స్కాల్ప్ ఇన్ఫెక్షన్ సమస్యను దూరం చేయడంతోపాటు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. తమలపాకులతోతెహెయిర్ ఫాల్ సమస్యను తగ్గించడం కోసం తమలపాకులను నేరుగా కూడా తినవచ్చు. ఇందుకోసం ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 నుంచి 6 తమలపాకులను నమలాలి. లేదంటే తమలపాకుల నీటిని కూడా తాగవచ్చు. ఇందుకోసం 10 నుంచి 15 తమలపాకులను మరిగించి, ఆ నీటిని వడకట్టుకోవాలి. ఆ నీటిని తాగడంవల్ల జుట్టు రాలే సమస్య నియంత్రణలోకి రావడమే కాకుండా.. ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది.హెయిర్ మాస్క్‌తోతమలపాకులు, నెయ్యి హెయిర్ మాస్క్ కూడా జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ హెయిర్ ప్యాక్ జుట్టును ఒత్తుగా మారుస్తుంది. ఇందుకోసం ముందుగా 15 నుంచి 20 తమలపాకులను తీసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి, కొన్ని నీళ్లు కలిపి పేస్ట్ చేయాలి. ఆ పేస్టులో ఒక చెంచా నెయ్యి కలిపి, రెండింటిని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూసుకోవాలి. గంటపాటు ఆరనిచ్చి తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండు సార్లు ఇలాచేస్తే మెరుగైన ఫలితాలను చూడవచ్చు. తమలపాకుల నూనెతోతమలపాకుల నూనె జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఇందుకోసం కొబ్బరి నూనె లేదా ఆవాల నూనెను తక్కువ మంటపై మరిగించాలి. ఆ తర్వాత 10 నుంచి 15 తమలపాకులను ఆ నూనెలో వేసి మరికాసేపు మరిగించాలి. తమలపాకులు నల్లగా మారగానే మరిగించడం ఆపాలి. అనంతరం నూనెను చల్లార్చి, వడకట్టి ఓ బాటిల్‌లో తీసుకోవాలి. ఈ నూనెను జుట్టుకు రాసుకుని, రాత్రంతా అలాగే ఉంచి, ఉదయం తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలాచేస్తే జుట్టు రాలడం తగ్గి ఒత్తుగా పెరుగుతుంది.

# భారత్ కంటే ముందుగా న్యూఇయర్ సెలబ్రేట్ చేసుకునే దేశాలేవో తెలుసా..?

**హైదరాబాద్ :** కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు అంతా సిద్ధమవుతున్నారు. మరికొద్ది గంటల్లో న్యూఇయర్ వస్తుండటంతో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకునేందుకు రకరకాల ప్లాన్స్ చేసుకుంటున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఎప్పుడు అవుతుందా? హ్యాపీ న్యూఇయర్ అని ఎప్పుడెప్పుడు చెప్పుకుంటామా? అని ఎదురుచూస్తున్నారు. అయితే అన్ని దేశాల్లో కొత్త ఏడాది ఒకేసారి రాదు. ఒక్కో దేశం ఒక్కో సమయంలో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతుంది. ఇక భారత్‌లో డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 దాటగానే కొత్త ఏడాది ప్రారంభం అవుతుంది. అయితే, కొన్ని దేశాల్లో ఇప్పటికే కొత్త సంవత్సరం మొదలైపోయింది.పసిఫిక్ సముద్రంలోని కిరిబాటి దీవి ప్రజలు అందరికంటే ముందుగా కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే వాళ్లకు న్యూఇయర్ మొదలైపోయింది. కిరిబాటి దీవి తర్వాత న్యూజిలాండ్ కూడా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. భారతీయ కాలమాన ప్రకారం 4.30 గంటలకు వాళ్లకు కొత్త సంవత్సరం మొదలయ్యింది. అద్భుతమైన ఫైర్‌వర్క్స్, హోరెత్తించే మ్యూజిక్‌తో ఆక్లాండ్ ప్రజలు న్యూఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు.న్యూజిలాండ్ తర్వాత ఆస్ట్రేలియాలో కొత్త ఏడాది ప్రారంభం అవుతుంది. అక్కడ సాయంత్రం 6:30 గంటలకు న్యూఇయర్ మొదలవుతుంది. జపాన్, ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలో రాత్రి 8:30 గంటలకు, చైనా, మలేసియా, సింగపూర్, హాంకాంగ్, ఫిలిప్పీన్స్‌లో రాత్రి 9:30 గంటలకు, థాయిలాండ్, వియత్నాం, కాంబోడియాలో రాత్రి 10:30 గంటలకు న్యూఇయర్ మొదలవుతుంది.భారత్ తర్వాత 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతోపాటు కాంగో, అంగోలా,




కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. అయితే, చివరిగా మాత్రం అమెరికానే న్యూఇయర్‌కు స్వాగతం పలుకుతుంది.

# మంత్రి పదవి కంటే టీడీపీ అధ్యక్ష పదవే గొప్పదంటున్న పల్లా

ఏపీ : త్వరలో ఏపీ క్యాబినెట్ మంత్రి అవుతారనుకుంటున్న పల్లా శ్రీనివాస్ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు.త్వరలో ఏపీ క్యాబినెట్ మంత్రి అవుతారనుకుంటున్న పల్లా శ్రీనివాస్ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు. తనకు మంత్రి పదవి కన్నా, టీడీపీ అధ్యక్ష పదవే గొప్పదన్న పల్లా.. అసమర్థులను అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నవారికి మంత్రివర్గంలో స్థానం ఉండదన్నారు. దీంతో ఏపీ టీడీపీ అధ్యక్షుడి వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.ఏపీలో త్వరలో మంత్రివర్గం విస్తరిస్తే చోటు ఖాయమనుకుంటున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తన సొంత జిల్లా విశాఖలో పర్యటించిన ఆయన మీడియాతో



మాట్లాడుతూ, తనకు మంత్రి పదవిపై పెద్దగా ఆశలు లేవన్నారు. ఏపీ టీడీపీ అధ్యక్ష పదవి మంత్రి పదవికన్నా గొప్పదని చెప్పుకొచ్చిన పల్లా.. అవినీతిపరులు, అసమర్థులను మాత్రమే మంత్రి వర్గం నుంచి తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మంత్రివర్గంలో అలాంటివారు ఎవరూ లేరని, మంత్రి వర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను కొట్టిపడేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాతి అని, తమ ప్రభుత్వంలో బీసీలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. సీఎస్ గా విజయానంద్ ను ఎంపిక చేయడమే దీనికి పెద్ద ఉదాహరణగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుత టీటీడీ ద్వారకా తిరుమలరావు సైతం బీసీ అన్న విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వ వర్గానికే చేశారు.

# కంప్యూటర్ ల్యాబ్‌లో కత్తి పోట్ల కలకలం..



**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణ రహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తు ఉడగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు.రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఈ ఏడాది నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



**హైదరాబాద్ :**2024 సంవత్సరం చివరిరోజున దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు పెట్టుబ డుల ఉపసంహరణ, రూపాయి పతనం నేపథ ంలో మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఉదయం నష్టాలతో మొదలైన మార్కెట్లు.. చివరకు నష్టాల్లోనే ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 77,982.57 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది.ఇంట్రాడేలో 78,305.34 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 77,560.79 పాయింట్ల కనిష్ఠానికి చేరింది. చివరకు 109.12 పాయింట్ల నష్టంతో 78,139.01 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫ్లాట్‌గా ముగిసింది. 0.100 పాయింట్లు తగ్గి.. 23,644.80 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 2,120 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 1,370 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రిక్స్, ఓఎన్‌జీసీ, కొటక్ మహీంద్రా, ట్రెంట్, కోల్ ఇండియా, ఐటీసీ, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ లాభాల్లో కొనసాగాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్, బజాజ్ ఫైనాన్స్, బ్రిటానియా నష్టాల్లో ముగిశాయి.

# కొట్లాడి మరి.. రేవంత్ రెడ్డికి 375 ఓట్లు వేసి గెలిపించడమే పాపమైంది..
## ఖాజాగూడ బాధితుడి ఆవేదన



**హైదరాబాద్ :** నా వంతుగా రేవంత్ రెడ్డికి 375 ఓట్లు వేసి గెలిపించిన పాపానికి ఇవాళ నన్నే రోడ్డుమీద పడేసిండు అని ఓ వ్యక్తి కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఇవాళ ఉదయం ఖాజాగూడ భగీరథమ్మ చెరువు బఫర్‌జోన్‌లోని నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా బాధిత వ్యక్తి బోరున విలపించాడు. కేసీఆర్ అంటే నాకు గిట్టదు.. కానీ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి కూల్చివేతలు ఎక్కడా జరగలేదు. మనస్సాక్షిగా చెబుతున్నా.. కూల్చివేతలు అనే మాటనే లేదు. మా కుటుంబ సభ్యులతో కొట్లాడి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి నా తరఫున 375 ఓట్లు వేయించాను. అలాంటిది.. ఇవాళ నాకే అన్యాయం జరిగింది. మాది మాత్రమే కూలగొట్టారు. మేం రోడ్డు పాలయ్యాం.. మేం బతికినా.. చచ్చినా ఒక్కటే.. వేరే వాళ్లవి ఎందుకు కూలగొట్టలేదు..? వాళ్ల రూ. 20 లక్షలు ఇచ్చినందుకా..? ఐందాలు తీసుకొని కొందరివి కూలగొట్టడం లేదు. మేం ప్యాలెస్‌లు కట్టుకోలేదు కదా..? షెడ్లు వేసుకోలేదు కదా..? ఏం కట్టుకున్నాం.. కట్టెలు ఉన్నాయి.. పైన తడకలు ఉన్నాయి.. సామాన్లు మొత్తం రోడ్డుపాలు చేశారు. ఈ స్థలంలో నెలకు రూ. 12 వేలు చెల్లించి కిరాయికి ఉంటున్నాం అని బాధితుడు పేర్కొన్నాడు.

# ఈ ఏడాదంతా దురదృష్టకరమే.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పిన మణిపూర్ సీఎం



**హైదరాబాద్ :**ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రావణకాష్టంలా రగులుతున్న విషయం తెలిసిందే. రెండు జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరగా అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరిగిన దురదృష్టకర పరిణామాలపై ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తాజాగా స్పందించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారు. 2025లో రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు.ఈ సంవత్సరం మొత్తం చాలా దురదృష్టకరంగా సాగింది. గతేడాది మే 3 నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలకు నేను క్షమాపణ చెప్పాలనుకుంటున్నాను. చాలా మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. ఇళ్లను కోల్పోయారు. అందుకు నేను చింతిస్తున్నాను. క్షమాపణలు కోరుతున్నాను. అయితే గత నాలుగు నెలలుగా శాంతి భద్రతల పురోగతిని చూసిన తర్వాత 2025 నాటికి రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని నేను భావిస్తున్నాను' అని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన తప్పులను క్షమించి.. మణిపూర్‌లోని 35 తెగలు కలిసి సామరస్యంగా జీవించాలని విజ్ఞప్తి చేశారు.ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో గత మే నెలలో చెలరేగిన ఘర్షణలు యావత్ దేశాన్ని కలవరపరిచాయి. మైతీలకు రిజర్వేషన్ల అంశంపై కుకీలు, మైతీల మధ్య చిచ్చు రేగింది. రెండు జాతుల మధ్య వైరం హింసాత్మకంగా మారింది. ఇద్దరు మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది. పార్లమెంట్‌ను కూడా ఈ అంశం కుదిపేసింది. ఈ హింసాత్మక ఘటనల్లో 200 మం దికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50 వేల మందికిపైగా నివాసాలను కోల్పోయారు.

# అదానీ విల్మార్ 8 శాతం నష్టం.. జాయింట్ వెంచర్ నుంచి వైదొలగనున్న అదానీ గ్రూప్..!





**హైదరాబాద్ :**అదానీ విల్మార్ నుంచి అదానీ గ్రూప్ వైదొలుగుతున్నట్లు ప్రకటించడంతో మంగళ వారం అదానీ విల్మార్ షేర్లు దాదాపు ఎనిమిది శాతం పతనమైంది. ఎఫ్ఎంసీజీ జాయింట్ వెంచర్ అదానీ విల్మార్ నుంచి వైదొలుగుతున్నట్లు సోమవారం అదానీ ఎంటర్ ప్రైజెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 200 కోట్ల డాలర్లకు పైగా విలువ గల 31.06 శాతం వాటాను బహిరంగ మార్కెట్లో విక్రయిస్తామని అదానీ ఎంటర్ ప్రైజెస్ పేర్కొంది. దీంతో మంగళవారం బీఎస్ఈలో అదానీ విల్మార్ షేర్ 7.95 శాతం నష్టంతో రూ.303.30, ఎన్ఎస్ఈలో 7.80 శాతం నష్టంతో రూ.303.10 లకు పతనమైంది.అదానీ విల్మార్ నుంచి ఓపెన్ మార్కెట్లో 31.06 శాతం వాటాను విక్రయించడంతోపాటు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద 13 శాతం వాటాను అదానీ ఎంటర్ ప్రైజెస్ విక్రయిస్తుంది. దీంతో అదానీ ఎంటర్ ప్రైజెస్ సంస్థకు సుమారు రూ.17,100 కోట్ల నిధులు సమకూరుతాయి. అదానీ విల్మార్ నుంచి పూర్తి వాటా విక్రయించడంతోపాటు అందులో అదానీ గ్రూప్ నామినీ డైరెక్టర్లు గౌతం అదానీ మేనల్లుడు ప్రణవ్ వీ అదానీతోపాటు మలయ్ మహదేవియా కూడా వైదొలుగుతారు. 2025 మార్చి 31 లోపు ఈ ప్రక్రియ పూర్తి కానున్నది.2024 సెప్టెంబర్ 30 నాటికి అదానీ విల్మార్ సంస్థలో అదానీ ఎంటర్ ప్రైజెస్, విల్మార్ గ్రూప్ సంస్థలు 43.94 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి. అంతకు ముందు 2022 ఫిబ్రవరిలో ఐపీఓ లిస్టయింది.

# అక్కడ కొత్త ఏడాది వచ్చేసింది



**హైదరాబాద్** :2025 ఏడాదికి స్వాగతం పలికేందుకు అంతా సిద్ధమవుతున్నారు. అర్ధరాత్రి ఎప్పు డవు తుందా..? హ్యాపీ న్యూఇయర్ అని ఎప్పు డెప్పుడు చెప్పుకుందామా అని వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. కానీ కొన్ని దేశాల్లో ఇప్పటికే కొత్త సంవత్సరం మొదలైపోయింది. పసిఫిక్ సముద్రంలోని కిరిబాటి దీవి ప్రజలు అందరికంటే ముందుగా కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:30 గంటలకే కొత్త ఏడాది ప్రారంభమైంది. క్రిస్మస్ ద్వీపంగా పిలిచే ఈ దీవిలో న్యూఇయర్ సందడి మొదలైంది.ఇక కిరిబాటి దీవి తర్వాత న్యూజిలాండ్ ప్రజలు కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. భారతీయ కాలమాన ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆక్లాండ్‌లో కొత్త సంవత్సరం మొదలైంది. హోరెత్తించే మ్యూజిక్, వెలుగులు విరజిమ్మే ఫైర్‌వర్క్స్‌తో అక్కడి ప్రజలు న్యూఇయర్‌కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు.

# అంతరిక్షంలో వ్యోమగాములకు 16 సార్లు న్యూఇయర్



**హైదరాబాద్** :విశ్వంపై కొత్త ఏడాది ప్రారంభమైంది. ఇప్పటికే కొన్ని దేశాలు 2025 ఏడాదికి ఘనంగా స్వాగతం పలికాయి. కిరిబాటి దీవి న్యూజిలాండ్ ప్రజలు కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టారు. అయితే, సాధారణంగా భూమ్మీద ఉన్న ప్రజలు కొత్త ఏడాదికి ఎన్నిసార్లు స్వాగతం పలుకుతారు..? ఒక్కసారే కద. అయితే, అంతరిక్షంలోని ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)లో ఉన్న వ్యోమగాములు మాత్రం 16 సార్లు ఈ అనుభూతిని సొంతం చేసుకుంటారట. అందుకు కారణం.. ఐఎస్ఎస్ గంటకు 28 వేల కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతుండటమే.ఇంటర్నెషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్) గంటకు 28,000 కిలో మీటర్ల వేగంతో తిరుగుతుంది. దీంతో 90 నిమిషాల్లో భూమి చుట్టూ ఒక రౌండ్ పూర్తి చేస్తుంది. ఈ నేపథ్యంలో ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి భూమిపై పగలు, 45 నిమిషాల తర్వాత రాత్రిని చూస్తారు. మరోవైపు ఐఎస్ఎస్ ఒక రోజులో భూమి చుట్టూ 16 సార్లు పరిభ్రమిస్తుంది. దీంతో అందులోని వ్యోమగాములు ప్రతి రోజు 16 సార్లు సూర్యోదయాన్ని, 16 సార్లు సూర్యాస్తమయాన్ని ఆస్వాదిస్తారు. ఈ నేపథ్యంలో ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు కొత్త ఏడాదిని 16 సార్లు స్వాగతం పలుకుతారు. తద్వారా న్యూఇయర్‌ను 16 సార్లు సెలబ్రేట్ చేసుకునే అరుదైన అవకాశం వారికి లభిస్తుందన్నమాట.

# తప్పుడు ప్రచారాలు చేసుకోవడం ఆయనకు అలవాటే.. చంద్రబాబుపై అంబటి విసుర్లు



**అమరావతి:** తప్పుడు ప్రచారాలు చేసుకుని పబ్బం గడుపుకోవడం సీఎం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి- పనకచర్ల అను సంధానం అనేది 280 టీఎంసీలతో నిర్మించాలని వైఎస్ జగన్ లోచనకాగా చంద్రబాబు తన ఆలోచన అని ప్రచారం చేసుకోవడం దారుణమని అన్నారు.తెలుగు తల్లి జలహారతి అనే నూతన కార్యక్రమం కూటమి నాయకులు జేబులు నింపుకోవడానికేనని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేపట్టిన పథకాలు తానే చేసినట్లు తప్పుడు ప్రచారాలు చేసుకోవడం బాబుకు అలవాటేనని వ్యాఖ్యనించారు. పోలవరం ప్రాజెక్టు రూపకల్పన చేసింది డాక్టర్ వైఎస్సార్ అని వెల్లడించారు.అధిక ధనవంతుల ముఖ్యమంత్రుల జాబితాల్లో చంద్రబాబు ముందంజలో ఉంటారని గతంలోనే వైసీపీ చెప్పిన విషయాన్ని గుర్తుకు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులున్న కేసులోనూ ముఖ్యమంత్రి తెలివిగా తప్పించుకున్నారని విమర్శించారు. రాష్ట్ర రహదారులపై టోల్‌టాక్స్ వసూలు చేయడం దుర్మార్గమైన విషయమని అన్నారు.కూటమి ప్రభుత్వం ముణ్నాళ్ల ముచ్చేటేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరునెలల కాలంలోనే వ్యతిరేకతను మూటకట్టుకుందని పేర్కొన్నారు. చంద్రబాబు అన్ని శాఖలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. తప్పుడు ప్రచారాలు చేసుకోవడం ఆయనకు అల వా టే.. చంద్రబాబుపై అంబటి విసుర్లు తప్పుడు ప్రచారాలు చేసుకుని పబ్బం గడుపుకోవడం సీఎం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.

# కొత్త ఏడాది 2025 జనవరిలో బ్యాంకులు ఎన్ని రోజులు మూతపడుతాయంటే..?




**హైదరాబాద్ :**ఈ ఏడాది 2024 నెలాఖరుకు చేరుకున్నది. త్వరలోనే కొత్త సంవత్సరం 2025 మొదలవ నున్నది. 2025 జనవరి బ్యాంకులకు సంబం ధించిన సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. కొత్త సంవత్సరం తొలి నెలలో 15రోజుల పాటు బ్యాంకులు మూసే ఉంటాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. రెండు, నాలుగో శనివారాలతో నూతన సంవత్సరం, సంక్రాంతి సెలవులతో పాటు స్థానిక సెలవులు ఆధారంగా బ్యాంకులకు సెలవులు ఉంటాయని చెప్పింది. మరో వైపు బ్యాంకులు పని చేయకపోయినా మొబైల్, ఇంటర్‌నెట్, యూపీఐ తదితర బ్యాంకు సేవలు కొనసాగుతాయని తెలిపింది. అయితే, కొన్ని పనుల కోసం తప్పనిసరిగా బ్యాంకులకు వెళ్లక తప్పదు. ముందస్తుగా సెలవుల గురించి తెలుసుకుంటే ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే పనులు పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.జనవరి 2 : కొత్త ఏడాది సందర్భంగా మిజారంలో, మన్నం జయంతి సందర్భంగా కేరళలో సెలవు.జనవరి 5 : ఆదివారం సాధారణంగా బ్యాంకులకు సెలవు.జనవరి 6 : గురుగోవింద్ సింగ్ జయంతి సందర్భంగా హర్యానా, పంజాబ్‌లో సెలవు.జనవరి 11 : శనివారం మిషనరీ డే సందర్భంగా మిజోరాంలో సెలవుజనవరి 12 : ఆదివారం సందర్భంగా హాలీడే.జనవరి 14 : మకర సంక్రాంతి సందర్భంగా చాలా రాష్ట్రాల్లో సెలవు.జనవరి 15 : మాగ్ బిహు సందర్భంగా అసోంలో, తిరువల్లువర్ దినోత్సవం సందర్భంగా తమిళనాడులో సెలవు.జనవరి 16 : కనుమ పండుగ సందర్భంగా పలు రాష్ట్రాల్లో హాలీడే.జనవరి 19 : ఆదివారం సందర్భంగా హాలీడే.జనవరి 22 : ఇమోయిను సందర్భంగా మణిపూర్‌లో సెలవు.జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భాల్లో చాలా రాష్ట్రాల్లో హాలీడే.జనవరి 25 : నాల్గో శనివారం సందర్భంగా సెలవు.జనవరి 26 హాలీడే.

# బంగారం ధగధగలు.. 2024లో 23 శాతం రిటర్న్స్.. వెండిపై 28 శాతం లాభాలు..!

**హైదరాబాద్ :** పండుగలు.. పబ్బాలు.. పెండ్లిండ్లు.. శుభకార్యాలకు భారతీయులు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. దీంతోపాటు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామం బంగారం. భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక రంగంలో ఒడిదొడుకులు ఇలాగే కొనసాగడంతోపాటు అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం వంటి కారణాలతో 2025లో దేశీయ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.85 వేల నుంచి రూ.90 వేల వరకూ దూసుకెళ్తుందుని నిపుణులు అంచనా వేస్తున్నారు.23 శాతం పెరిగిన బంగారం ధరలుప్రస్తుతం దేశ రాజధానిలో స్పాట్ మార్కెట్లో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.79,350 వద్ద పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో పది గ్రాముల బంగారం రూ.76,600 వద్ద ట్రేడయింది. 2024 జనవరి ఒకటో తేదీన తులం బంగారం ధర రూ.63,870 పలికింది. నాటి నుంచి ఇప్పటి వరకూ బంగారం ధర 23 శాతం పెరిగింది. అక్టోబర్ 30న తులం బంగారం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఈ ఏడాది ప్రారంభంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2062 డాలర్లు పలికితే.. అక్టోబర్ 31న 2790 డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. గ్లోబల్ మార్కెట్ ధరల ప్రకారం బంగారంపై 28 శాతం రిటర్న్స్ లభిస్తాయి.రూ.1.25 లక్షలకు కిలో వెండి ధరమరోవైపు, జనవరి ఒకటో తేదీన కిలో వెండి ధర రూ.94,700 పలికింది. 2024లో వెండిపై 30 శాతం రిటర్న్స్ లభించాయి. అక్టోబర్ 23న హైదరాబాద్‌లో రూ.1,12,000లకు చేరింది. తిరిగి తగ్గుతూ వచ్చిన వెండి ధర ప్రస్తుతం రూ.98 వేల వద్ద కొనసాగుతున్నది. దేశీయంగా కిలో వెండి ధర రూ.1.1 లక్షల నుంచి రూ.1.25 లక్షల జీవిత కాల గరిష్ట స్థాయిని తాకింది.ట్రంప్ విధానాలకు అనుగుణంగా బులియన్ ధోరణులునవంబర్ లో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ హయాంలో పన్నులు, ఆర్థిక విధానాలతోపాటు ద్రవ్యోల్బణాన్ని రెండు శాతానికి కుదించాలన్న యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయాన్ని బట్టి బంగారం, వెండి ధరలు ఆధార పడి ఉంటాయి. అంతర్జాతీయంగా భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొంటే తక్షణం 2-3 శాతం ధరలు పెరుగుతాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన తర్వాత డాలర్, యూఎస్ బాండ్ల విలువ పెరగడంతో బంగారం ధర స్వల్పంగా తగ్గుతూ వచ్చింది. బేరిష్ ధోరణలు కొనసాగితే దేశీయ మార్కెట్లో తులం బంగారం ధర (ఎంసీఎక్స్) రూ.73,000%-%రూ.73,500 మధ్య, అంతర్జాతీయ మార్కెట్లో 2455 డాలర్ల వద్ద తచ్చాడు తుందని భావిస్తున్నారు. మరోవైపు, రూపాయి విలువ పతనమైతే దేశీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరుగుతాయి.దిగుమతి సుంకం తగ్గింపుతో బంగారానికి ఫుల్ గిరాకీగత జూలైలో కేంద్ర బడ్జెట్లో బంగారం దిగుమతిపై సుంకం ఆరు శాతం తగ్గించిన తర్వాత ధరలు ఏడు శాతం తగ్గాయి. పది గ్రాముల బంగారం ధర రూ.5000 తగ్గింది. దీంతోపాటు పండుగలు, పెండ్లిండ్ల సీజన్ లో బంగారానికి డిమాండ్ పెరిగింది. దిగుమతి సుంకం తగ్గింపుతో బంగారం లభ్యం కాగా, కొనుగోళ్లకు గిరాకీ పెరిగింది. జ్యువెల్లరీ ఆభరణాల వినియోగం 17 శాతం పెరిగింది. ఈ ఏడాది బంగారం దిగుమతులు 500 టన్నులు దాటతాయని చెబుతున్నారు.



# సుప్రీం ముందు కీలక అంశం.. నో చెబితే సంచలనమేనట



**హైదరాబాద్** :కీలక అంశం ఒకటి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం పరిశీలనలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలు ఇప్పుడు సంచలనంగా మారాయి.కీలక అంశం ఒకటి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం పరిశీలనలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఈ అంశాన్ని సింపుల్ గా సూటిగా చెప్పాలంటే.. న్యాయమూర్తుల పిల్లలు (సంతానం) హైకోర్టు జడ్జిలుగా అవకాశం ఇవ్వకూడదన్న అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న దానిపై చర్చిస్తున్నట్లుగా సమాచారం బయటకు వచ్చింది. అయితే.. ఈ విధానంలో న్యాయమూర్తుల సంతానానికి నష్టం వాటిల్లుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.సుప్రీం కోర్టు.. హైకోర్టు ప్రస్తుత.. మాజీ న్యాయమూర్తుల సంతానం.. అతి సమీప బంధువులను హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించరాదన్న ప్రతిపాదనను సుప్రీంకోర్టు కొలియజం సీరియస్ గా ఫోకస్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే.. ఈ తరహా నిర్ణయం కారణంగా అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని.. వారికి ఎలాంటి పరిహారం అందుతుంది? అన్నదిప్పుడు ప్రశ్న.అయితే.. అర్హులైన కొందరికి అన్యాయం జరిగినప్పటికి.. బంధుప్రీతి లాంటి ఆరోపణలకు తావు ఉండకూడదన్న ఉద్దేశంతోనే.. ఎంపిక అంశంలో కఠినంగా వ్యవహరించాలన్న వాదన వినిపిస్తోంది. ఇలా చేస్తే.. ఎంపిక ప్రక్రియ మరింత పారదర్శకంగా మారుతుందని కొందరు అభిప్రాయపడినట్లుగా తెలుస్తోంది. ఈ తరహా నిర్ణయంతో తొలితరం న్యాయవాదులతో పాటు.. విభిన్నమైన సామాజిక వర్గాల వారికి హైకోర్టు న్యాయమూర్తులుగా పని చేసే వీలు ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ చర్చ ఇప్పుడు ఎందుకు తెర మీదకు వచ్చిందంటే.. దానికి కారణం లేకపోలేదు. ఈ నెల (డిసెంబరు) 22న హైకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన అభ్యర్థులతో సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ఐదుగురు సభ్యుల కొలీజియం భేటీ అయ్యింది. అనంతరం రాజస్థాన్.. ఉత్తరాఖండ్.. బాంబే.. అలహాబాద్ హైకోర్టులకు న్యాయమూర్తులుగా ఆరు పేర్లను కేంద్రానికి సిఫార్సు చేసింది. ఈ సందర్భంగా తెర మీదకు వచ్చిన చర్చ.. రానున్న రోజుల్లో సంచలన నిర్ణయం దిశగా వినిపిస్తోంది.

# అంతరిక్షంలో ఇస్రోకు 'హ్యాపీ న్యూ ఇయర్'

**హైదరాబాద్** :తాజాగా ఇస్రో చేపట్టిన స్పేస్ డాకింగ్ విజయవంతమైంది. బుల్లెట్ వేగంతో రెండు ఉపగ్రహాలను కనెక్ట్ చేసిన ఈ ప్రయోగంతో చరిత్ర సృష్టించినట్లైంది.2024 సంవత్సరం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు బాగా గుర్తుండిపోతుంది.. మైలురాయిలాంటి ప్రయోగాలు ఎన్నో ఈ ఏడాది చేసింది. నింగిలోకి 99వ ప్రయోగాలకు చేరింది. చరిత్రాత్మక సెంచరీకి మరొక్క అడుగు దూరంలో నిలిచింది. కాగా, తాజాగా ఇస్రో చేపట్టిన స్పేస్ డాకింగ్ విజయవంతమైంది. బుల్లెట్ వేగంతో రెండు ఉపగ్రహాలను కనెక్ట్ చేసిన ఈ ప్రయోగంతో చరిత్ర సృష్టించినట్లైంది. ఇది అమెరికా, రష్యా, చైనాలకు మాత్రమే సాధ్యమైంది.మొత్తం 62 ప్రయోగాలు.. అందులో 59 విజయవంతం.. పీఎస్ఎల్వీ సిరీస్ ప్రస్థానం ఇది. అందుకే ఇస్రో విజయాశ్వంగా పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ (పీఎస్ఎల్వీ)ను అభివర్ణిస్తారు. దానితో తాజా ప్రయోగం 62వది.సొంత టెక్నాలజీ, స్వదేశీ యువ సైంటిస్టులతో తెలుగు నేలపై రూపకల్పన చేసిన స్పేస్ డెక్స్ సోమవారం నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకెళ్లింది. భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో రెండు రాకెట్లను డాకింగ్, అన్ డాకింగ్ చేయడం ఇస్రో చరిత్రలో ఇదే తొలిసారి.పీఎస్ఎల్‌వీ-సీ60 రాకెట్ నుంచి రెండు చిన్న అంతరిక్ష నౌకలను ప్రయోగించారు. గంటకు 200 కి.మీ. వేగంతో ఎగురుతూ, అంతరిక్షంలో నిర్ధిష్ట ప్రదేశంలో 2 స్పేస్ క్రాఫ్ట్ లను కలపడం-స్పేస్ డాకింగ్ ప్రయోగాలకు ఉద్దేశించిన పీఎస్ఎల్వీ-సి60ని ఇస్రో ప్రయోగించింది.పీఎస్ఎల్వీ కోర్ అలోన్ దశతో 18వ ప్రయోగం కావడం విశేషం. ఈ మిషన్ విజయవంతంతో అమెరికా, రష్యా, చైనా సరసన భారత్ చేరింది.డాకింగ్ కు పేటెంట్‌డాకింగ్ పై ఇస్రో పేటెంట్ తీసుకోవడం విశేషం. డాకింగ్, అన్ డాకింగ్ వంటివి క్లిష్టమైన వివరాలు. పైగా ఇస్రో సొంత డాకింగ్ యంత్రాంగాన్ని సృష్టించుకుంది.అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ సాకారం..
అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్ నిర్మాణం భారత్ లక్ష్యం. దీంతోపాటు చంద్రయాన్-4 విజయం డాకింగ్ మిషన్ పై ఆధారపడి ఉంటుంది. డాకింగ్ మిషయన్ లోని రెండు నౌకల్లో ఒకదాని పేరు టార్గెట్, మరొకదాని పేరు చేజర్. రెండింటి బరువు 220 కిలోలు. 60 రాకెట్ నుంచి 470 కి.మీ ఎత్తులో రెండు వ్యోమ నౌకలను వేర్వేరు దిశల్లో ప్రయోగించారు. ఈ సమయంలో టార్గెట్, చేజర్ వేగం గంటకు 28,800 కిలోమీటర్లు. డాకింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది.



# మాజీ మంత్రి కొడాలి అరెస్టుకు రంగం సిద్ధం! అస్సాంలో గడ్డం గ్యాంగ్ లీడర్ అరెస్టు

**అమరావతి:** మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని అరెస్టుకు రంగం సిద్ధమవుతోందా? అంటే పరిస్థితులు అవుననే అంటున్నాయి.
మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని అరెస్టుకు రంగం సిద్ధమవుతోందా? అంటే పరిస్థితులు అవుననే అంటున్నాయి. టీడీపీ యువనేత నారా లోకేశ్ రెడ్ బుక్ చాప్టర్ 3లో కొడాలి పేరు ఉన్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం చాప్టర్-3 ఓపెన్ చేస్తున్నానని, గన్నవరం, గుడివాడ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. దీనిలో భాగంగా గుడివాడలో టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావుపై హత్యాయత్నం కేసులో కొడాలి ముఖ్య అనుచరులను పోలీసులు వరుసగా అరెస్టు చేస్తున్నారు. తాజాగా అస్సాంలో తలదాచుకున్న కొడాలి ముఖ్య అనుచరుడు మెరుగుమాల కాశీని అరెస్టు చేశారు.
గత ప్రభుత్వంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై పరుష పదజాలంతో విరుచుకుపడిన అప్పటి మంత్రి కొడాలి నాని టార్గెట్ గా కూటమి ప్రభుత్వం పావులు కదుపుతోంది. అధికారంలోకి వచ్చిన నానిపై రెండు కేసులు నమోదు చేసిన కూటమి ప్రభుత్వం... ఆ కేసుల్లో నాని బెయిల్ తెచ్చుకోవడంతో విడిచిపెట్టింది. అయితే నానిని ఎలాగైనా అరెస్టు చేసి జైలు ఊచలు లెక్క పెట్టించాలనే పట్టుదలగా ఉన్న కూటమి నేతలు.. ఆయనపై గుడివాడ టీడీపీ కార్యాలయంపై దాడి, టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావుపై హత్యాయత్నం కేసు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.2022 డిసంబర్ 25న గుడివాడలో టీడీపీ కార్యాలయం, రావి వెంకటేశ్వరరావుపై పెట్రోల్ బాంబులతో దాడి జరిగింది. ఈ సంఘటనపై అప్పట్లోనే కేసు నమోదైనా, అప్పటి మంత్రి కొడాలి ప్రమేయంతో పోలీసులు ముందుకు వెళ్లలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసు బూజు దులిపిన పోలీసులు 13 మంది నిందితులను అరెస్టు చేశారు. వీరంతా వైసీపీ కార్యకర్తలేనని గుర్తించారు. ఇక కేసులో ప్రధాన నిందితుడు, వైసీపీ క్రిష్ణా జిల్లా యూత్ ప్రెసిడెంట్ మెరుగుమాల కాశీని అరెస్టు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. పోలీసులు తన కోసం వేటాడుతున్నారని గుర్తించిన కాశీ, గుడివాడ నుంచి పారిపోయి అస్సాంలో తలదాచుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న గుడివాడ పోలీసులు అక్కడ చేపల మార్కెట్లో చేపల వ్యాపారం చేస్తున్న కాశీని అరెస్టు చేసినట్లు సమాచారం.గుడివాడ టీడీపీ కార్యాలయంపై దాడి కేసును మంత్రి లోకేశ్ సీరియస్ గా తీసుకున్నారని చెబుతున్నారు. దీంతో పోలీసులు ఈ నేరంతో సంబంధం ఉన్న వారిలో ఎవరెవరు ఉన్నారనే విషయంపై ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం అరెస్టు అయిన 13 మందితోపాటు తాజాగా అరెస్టు అయిన గడ్డం గ్యాంగ్ లీడర్ కాశీని విచారించి అసలు సూత్రధారులను గుర్తించనున్నారంటున్నారు. నిందితుల్లో కొందరు మాజీ మంత్రి కొడాలి నాని పేరు చెప్పినట్లు సమాచారం.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**హుజూరాబాద్ డిసెంబర్ 31:**హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో మంగళవారం రోజున ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలు, వారి క్లాస్ టీచర్లు కేకులు కట్ చేసి హ్యాపీ న్యూ ఇయర్ అని ఒకరికొకరు చెప్పుకున్నారు. తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని, వారు మంచి విజ్ఞానం పొందాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే పాఠశాల పై నమ్మకం ఉంచి తమ పిల్లలను పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులు కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండ బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక కొత్తగూడెం మేదరబస్తి లోని శ్రీ రాగా ప్లే హై స్కూల్ లో ఈ రోజు నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు

**ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కూల్ యాజమాన్యం ఫౌండర్ కరస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31** :ముందుగా బెలూన్ లను ఎగురవేసి , కేక్ కట్ చేసి ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. ప్లే స్కూల్ చిన్నారుల ఫాన్సీ డ్రస్ లు అలరించాయి. హై స్కూల్ విద్యార్థుల ఉపన్యాసాలు అబ్బుర పరి చాయి.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ సందర్భం గా యాజమాన్యం మాట్లాడుతూ గడిచిన కాలం లో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఈ క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం ఆన్నారు.విద్యార్థులు తమ విలువైన కాలాన్ని వృదా చేయకుండా కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ లక్ష్యాలను సాదించాలని వారన్నారు.డైరెక్టర్ కవిత,ఉపాధ్యాయులు సంధ్య,రాంబాబు,సర్వేశ్వర రావు,కౌసర్ , రాం సింగ్ , అనుష , నాగమణి , రేష్మా నౌశిన్, జ్యోతి ,శోభ, విద్యార్థులు,పాల్గొన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31** :కొత్తగూడెం జిల్లా ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవంత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని, కులమతాలకతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవించి సమాజంలో శాంతిని నెలకొల్పే విధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేదిలేదని, ప్రభుత్వంతో కోట్లాది నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు.

# రామవరం ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం భద్రాద్రి జిల్లా డిసెంబర్ 31** :కేంద్రంలోని రామవరం ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ 100 పడకలు ఉన్న ఈ ఆసుపత్రిలో ఎనిమిది మంది డాక్టర్లు ఉండాలి కానీ కేవలం ఇద్దరు మాత్రమే ఉండడం ఘమనార్ధమని ఒక ఆర్ఎంవో స్థాయి డాక్టర్ కూడా లేకపోవడం వల్ల మహిళలకు వైద్యం సరిగా అందడం లేదని రేడియాలజీ టెక్నీషియన్లు లేరని, ఎక్సరే టెక్నీషియన్లు లేరని తద్వారా మహిళల డెలివరీ శాతం 50 శాతానికి పడిపోయిందన్నారు. త్వరలో రాష్ట్ర వైద్య విధాన పరిషత్ మంత్రి దామోదర రాజా నర్సింహా ను కలిసి ఆసుపత్రి స్థితిగతులను వివరించి సరైన సిబ్బందిని రిక్రూట్ అయ్యేలా చూసి ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఎమ్మెల్యే సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, వెంట 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జములయ్య, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్, సిపిఐ నాయకులు మునిగడప వెంకన్న,భూక్య శ్రీనివాస్, ఎస్.కె ఫయూమ్,పేయ్యాల రంగారావు, బరిగెల భూపేష్ కుమార్, లగడపాటి రమేష్, తూముల శ్రీనివాస్, వాకపల్లి హరినాథ్, ఎస్.కె ఖయ్యూం, కూరగాయల శ్రీనివాస్, కొత్తూరి రవి, కన్నా, సురేష్, నరేష్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీనగర్ పంచాయతీ లో ఉన్న ఇందిరానగర్ శ్రీనగర్ సాయినగర్ అంగన్వాడీ కేంద్రాల్లో అంగరంగ వైభవంగా న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు

**వేడుకలకు ముఖ్య అతిథులుగా అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి శ్రీనగర్ సీనియర్ ఎక్స్ ఎంపీటీసీ కొల్లు పద్మ పాల్గొన్నారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 31 :**
ఎంపీటీసీల సంఘం ఎక్స్ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు శ్రీమతి కొల్లు పద్మ పాల్గొని నూతన సంవత్సరానికి వెల్కమ్ స్వీటు గా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి మాట్లాడుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి సరికొత్తగా ఆహ్వానం పలుకుతూ ఈ 2025 వ సంవత్సరం అందరి జీవితాలలో పరిమళాలను వెదజల్లే విదంగా పాత సంవత్సరం లో జరిగిన సంఘటనలు మంచివి అయితే గుర్తు ఉంచుకోవాలి చెడువైతే మర్చిపోయి కొత్త సంవత్సరంలో అందరి జీవితాల్లో అంతా కొత్త కొత్తగా అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే కష్టపడి సాదించాలి అని ఆకాంక్షిస్తూ అందరూ న్యూఇయర్ వేడుకల్లో ప్రమాదాలకు తావు లేకుండా ప్రధానంగా యువత అత్యుత్సాహంతో కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సరం జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ,పుష్ప, అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మి,పద్మ, ఆదిలక్ష్మి , అంజమ్మ ,విజ య శ్రీ సరోజిని ,సుజాత, గంగ,నిరో ష,దేవి, చంద్రకళ, రత్న మ్మ, భారతి,అశ్విని,ఆయమ్మలు మణి, మల్లమ్మ,



పద్మ, జయంతి పిల్లలు పిల్లల తల్లులు పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# విపరీతంగా మద్యం సేవించడం వల్ల హ్యాంగోవర్ వచ్చిందా.. ఈ చిట్కాలను పాటించండి చాలు..!




**హైదరాబాద్ :** మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అన్న విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ చాలా మంది విపరీతంగా మద్యం సేవిస్తూనే ఉంటారు. ఇక కొందరు అయితే మద్యం మళ్లీ దొరుకుతుందో లేదో అని చెప్పి పీకల దాకా సేవిస్తుంటారు. ఆపై ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుంటారు. కొందరు మద్యం విపరీతంగా సేవించి వాంతులు చేసుకుంటారు. అయితే మద్యం విపరీతంగా సేవించిన తరువాత కొన్ని గంటలకు ఉదయం లేదా రాత్రి ఎప్పుడైనా సరే హ్యాంగోవర్ వస్తుంది. తీవ్రమైన తలనొప్పి, వికారం వంటి సమస్యలు ఉంటాయి. అయితే కింద తెలిపిన చిట్కాలను పాటిస్తే హ్యాంగోవర్ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.మసాలా టీ..బాగా హ్యాంగోవర్ సమస్య ఉన్నవారు మసాలా చాయ్‌ని సేవించాలి. యాలకులు, లవంగాలు, మిరియాలు, శొంఠి వేసి తయారు చేసిన మసాలా టీని సేవిస్తే హ్యాంగోవర్ దెబ్బకు ఎగిరిపోతుంది. దీంతోపాటు తలనొప్పి కూడా తగ్గుతుంది. హ్యాంగోవర్‌ను తగ్గించడంలో మసాలా టీ అద్భుతంగా పనిచేస్తుంది. ఆయా మసాలాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సమ్మేళనాలు మెదడును యాక్టివ్‌గా మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. మెదడులో ఉండే రక్త నాళాలకు రక్త సరఫరా పెరుగుతుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. హ్యాంగోవర్, తలనొప్పి తగ్గుతాయి. కనుక తీవ్రమైన హ్యాంగోవర్ ఉన్నవారు మసాలా టీని ట్రై చేసి చూడండి.నిమ్మరసం, తేనె..ఇక హ్యాంగోవర్ నుంచి బయట పడేందుకు నిమ్మరసం కలిపిన మజ్జిగ కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో ఉండే విటమిన్ సి మనల్ని తాజాగా ఉంచేలా చేస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్తేజంగా పనిచేస్తుంది. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగినా కూడా హ్యాంగోవర్ నుంచి బయట పడవచ్చు. ఈ మిశ్రమంతో తలనొప్పి కూడా తగ్గుతుంది. అలాగే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ఇక ఈ సమస్యల నుంచి బయట పడేందుకు అల్లం రసం కూడా ఎంతో పనిచేస్తుంది. ఇది తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. గ్యాస్, అసిడిటీ లేకుండా చేస్తుంది. అలాగే శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హ్యాంగోవర్, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. హెర్బల్ ఆయిల్ మసాజ్..తీవ్రమైన హ్యాంగోవర్ ఉంటే తలకు ఏదైనా హెర్బల్ ఆయిల్‌తో మసాజ్ కూడా చేయవచ్చు. దీంతో తలలో రక్త సరఫరా పెరుగుతుంది. హ్యాంగోవర్, తలనొప్పి తగ్గుతాయి. అదేవిధంగా కాఫీ లేదా గ్రీన్ టీ సేవించినా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వీటిల్లో ఉండే కెఫీన్ మెదడును ఉత్తేజితం చేస్తుంది. దీని వల్ల తలనొప్పి ఇట్టే తగ్గిపోతుంది. అదేవిధంగా యాపిల్ లేదా అరటి పండ్లను తింటున్నా కూడా హ్యాంగోవర్ నుంచి బయట పడవచ్చు. పుదీనా ఆకులను నమిలి తింటున్నా లేదా గోరు వెచ్చని నీటిలో తేనె కలిపి తాగుతున్నా కూడా హ్యాంగోవర్, తలనొప్పి తగ్గిపోతాయి. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం నుంచి కూడా విముక్తి లభిస్తుంది.

# స్ఫూర్తిదాయక రిటర్న్స్.. రూ.16.38 లక్షల కోట్ల సంపద పెరిగిన ఇన్వెస్టర్ల సంపద



**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత ధోరణులు కొనసాగినా, బుల్స్, బేర్స్ మధ్య టగ్ ఆఫ్ వార్ కొనసాగినా దేశీయ స్టాక్ మార్కెట్లు పాజిటివ్ ఫలితాలతోనే 2024కు గుడ్ బై చెప్పాయి. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ ఎనిమిది శాతం వృద్ధి చెందింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ఒత్తిళ్లు కొనసాగినా భారతీయ స్టాక్ మార్కెట్లు నికరంగా కొనసాగుతూ ఇన్వెస్టర్లకు స్ఫూర్తిదాయక రిటర్న్స్ అందించాయి. 2024లో ఇన్వెస్టర్ల సంపదగా భావిస్తున్న బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.77.66 లక్షల కోట్లు పెరిగింది. 2024 సవాళ్లతో కొనసాగినా ఒక రివార్డు మిగిల్చింది. ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ జనవరి నుంచి సెప్టెంబర్ వరకూ నికరంగా పెరుగుతూ 26,277.35 పాయింట్ల జీవిత కాల గరిష్టాన్ని తాకింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు వాటాలను విక్రయించినా వరుసగా ఎన్ఎస్ఈ నిఫ్టీ తొమ్మిదో ఏటా పాజిటివ్ రిటర్న్స్ తో ముగిసింది.సెప్టెంబర్ లో జీవిత కాల గరిష్టాలకు ఇండెక్సులుమరోవైపు, బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 5,898.75 (8.16 శాతం) పాయింట్లు పుంజుకుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 27న బీఎస్ఈ సెన్సెక్స్ 85,978.25 పాయింట్ల జీవిత కాల గరిష్టానికి దూసుకెళ్లింది. ఈక్విటీ మార్కెట్లలో ఓవరాల్‌గా ఆశావాహ దృక్పథం నెలకొనడంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.77,66,260.19 కోట్లు పెరిగి రూ.4,41,95,106.44 కోట్ల (5.16 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. ఏప్రిల్ ఎనిమిదో తేదీన బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.400 లక్షల కోట్ల మైలురాయిని దాటింది. గతేడాది జూలైలో రూ.300 లక్షల కోట్ల మైలురాయిని దాటిందీ బీఎస్ఈ.ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై అంచనాలతో దూసుకెళ్లిన సూచీలుఏప్రిల్- జూన్ మధ్య సాగిన సార్వత్రిక ఎన్నికల సంరంభంలో బీజేపీ మూడోసారి గెలుస్తుందన్న అంచనాల మధ్య స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. ఎన్నికల ఫలితాల తర్వాత మెజారిటీ కొద్ది దూరంలో బీజేపీ నిలిచినా ఎన్డీఏ పక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ. దీంతో స్టాక్ మార్కెట్లు స్వల్ప సర్దుబాట్లకు గురైనా తిరిగి పుంజుకున్నాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాల మధ్య అక్టోబర్ నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రతికూల ధోరణి నెలకొంది. అక్టోబర్ నెలలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 4910.72 పాయింట్లు పతనమైంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అక్టోబర్ నెలలో రికార్డు స్థాయిలో రూ.94,017 కోట్ల నిధులు ఉపసంహరించారు.స్టాక్ మార్కెట్లలో ఎనిమిది నెలలూ ఇన్వెస్టర్లకు లాభాల పంటే
జనవరి, మే, అక్టోబర్, నెలలు మినహాఎనిమిది నెలల్లో సెన్సెక్స్ ఇన్వెస్టర్లకు లాభాలు పండించింది. 2024లో చివరి రోజు మంగళవారం (డిసెంబర్ 31)న ట్రేడింగ్ ముగిసిన తర్వాత బ్లూ చిప్ కంపెనీల్లో రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,44,792.26 కోట్లుగా నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్ రూ.14,82,402.82 కోట్లు, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రూ.13,55,520.10 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంకు రూ.9,04,975.61 కోట్లు, భారతీ ఎయిర్ టెల్ రూ.9,04,583.72 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ గా నమోదైంది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.81.90 లక్షల కోట్లు పెరిగితే, ఇన్వెస్టర్లు రూ.16.38 లక్షల కోట్లకు పైగా సంపన్నులయ్యారు.

# రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ సీఎం..



**మణిపూర్ :** తెగల మధ్య గొడవలతో ఇటీవల మణిపూర్ అట్టుడికింది. ఈ ఏడాది ఆ రాష్ట్రంలో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిబీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రజలకు ఎంతో కష్టంగా గడిచిపోయిందని, ఎంతో మంది తమ కుటుంబాలను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.తెగల వైరంతో దాదాపు 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని బీరేన్ సింగ్ చెప్పారు. చాలామంది ఇళ్లను వదిలిపెట్టి పోయారని తెలిపారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని, 625 మంది నిందితులు అరెస్టయ్యారని చెప్పారు. పోలీసులు మొత్తం 5,600 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు.అయితే గత నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొందని బీరేన్ సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తగినంత భద్రతా సిబ్బందిని పంపిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో పూర్తిస్థాయిలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన తప్పిదాలను క్షమించుదామని, చేదు జ్ఞాపకాలను మర్చిపోదామని చెప్పారు. అన్ని జాతుల ప్రజలు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్త సంవత్సరంలో అందరం కొత్త జీవితాలను ప్రారంభిద్దామని బీరెన్ సింగ్ పిలుపునిచ్చారు.

## నేటినుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్,గా సేవలు పునరావృతం తడ్కల్ టిజిబి బ్యాంక్ మేనేజర్ కే మహేందర్




**సంగారెడ్డి,కంగ్టి,డిసెంబర్ 31:** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గా బోర్డ్ అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా తడ్కల్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే మహేందర్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు గా కొనసాగుతున్న సేవలను తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మార్చడంతో బ్యాంకు లావాదేవీలను 28వ తేదీ నుంచి సేవలు నిలిపివేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన 10 సంవత్సరాల పిమ్మట తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మార్చడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఇకనుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా సేవలు కొనసాగుతాయని అన్నారు.బ్యాంకు ఖాతాదారుల ఖాతా నెంబర్ మారబోదని అన్నారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఐఎఫ్సి కోడ్ మాత్రమే మారుతుందని ఖాతాదారులకు తెలిపారు.రాబోయే రోజుల్లో బ్యాంకు ఖాతాదారులు తమ ఏటీఎం ను మార్చుకోవాల్సి వస్తుందని అన్నారు.

## న్యూ ఇయర్ పై పోలీసుల నిఘా




**బెజ్జూర్ :డిసెంబర్ 31 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల వ్యాప్తంగా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 31 వ తేది వేడుకల ముందస్తు చర్యల్లో భాగంగా రాత్రి ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా వేడుకలను జరుపుకోవాలని వారు సూచించారు. ప్రధాన కూడళ్లలోస్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ అకస్మీక వాహన తనిఖిలు నిర్వహించబడతాయని, డిజే సౌండ్ బాక్స్ లకు అనుమతి లేదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రివేళ వేడుకల కోసం బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో కాకుండా ప్రజలు కుటుంబ సమేతంగా తమ నివాసాల్లోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## సరస్వతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్.ప్రభాకర్ రెడ్డి





**ఐఎస్ సదన్ డిసెంబర్ 31 :**ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సరస్వతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్.ప్రభాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాలనీలోని జిమ్ భవనంలో నిర్వహించిన కాలనీ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సి.చెన్నారెడ్డి, కోశాధికారిగా సిహెచ్.భాస్కర్ రెడ్డి, సలహాదారులుగా గా జి.రామారావు, శ్రీపతి శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షులుగా జి. నర్సింహారెడ్డి, కే.సురేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఎం.మధుసూదన్ రావు, డి.వి.రమణారెడ్డి, కల్చరర్ స్పోర్ట్స్ సెక్రటరీగా ఎన్.వినోద్ కుమార్, లీగల్ అడ్వైజర్ గా జి.బి.రుషికేశ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎన్. గోవర్ధన్ రెడ్డి, పి.రాజారాంరెడ్డి, బి.శ్రీనివాస్ గుప్త, ఎం.రాఘవేంద్రారెడ్డి, ఎం.రాకేష్ రావు, ఎస్.రమేష్ కుమార్, ఎం.సుధాకర్, డి.వీరస్వామి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో తమ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్న పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

## 29 మంది విద్యార్థులకు ఉచిత విద్య



**జోగులాంబ గద్వాల .అల్లంపూర్. డిసెంబర్ 31 :**వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్లో సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ లో తల్లిదండ్రుల లేని 29 విద్యార్థులకు ఉచిత విద్యను ఇవ్వడం అనేది చాలా మంచి శుభ పరిణామం అని మండల విద్యాధికారి నరసింహులు అన్నారు. సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ యాజమాన్యం మమత రవి ను అభినందించారు. సరస్వతి స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉచిత విద్య సంబంధించిన 29 మంది విద్యార్థుల గార్డియన్స్ కు ఫ్రీ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లను ఎంఈఓ నరసింహులు చేతుల మీదుగా అందజేశారు. అంతేకాకుండా సరస్వతి ఆవరణలో జంగిల్ స్టేషన్ కార్యక్రమం కూడా చాలా ప్రస్తుత సమాజానికి ఉపయోగకరమైన వంటి మంచి విషయమని ఎంఈఓ నరసింహులు విద్యార్థుల ప్రతిభను చూసి కొనియాడారు. అడవిలో ఉండే జంతువులు, అక్కడ నివసించే వేషధారణలు , చెట్ల యొక్క ఆవశ్యకత గురించి చాలా మంచి ప్రదర్శనలు స్కిట్ల రూపంలోనూ ,స్పీచ్ ల రూపంలోనూ, నృత్య రూపంలోనూ కానుకలు చాలా చక్కగా విద్యార్థులు చూపించడం జరిగిందని ఇటువంటికార్యక్రమాలు చేస్తున్న సరస్వతి విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం ను సిబ్బందిను ఎంఈఓ నరసింహులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి 5వ తేదీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**హనుమకొండ జిల్లా: ఆత్మకూర్ డిసెంబర్ 31.** :మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ లోని సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.2025 జనవరి 5 సాయంత్రం 4: 00 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను వియవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు.మొగిలిచర్ల,గొర్రెకుంట,విశ్వనాధపురం లో సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.నాయకులు, కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు.మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని,నిబద్ధత నీతి- నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు.
ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి

**ఆంధ్ర ఎస్సై కే సీతారాం**



**విజయనగరం జిల్లా, మెంటాడ, డిసెంబర్ 31,** వివాదాలు, ఘర్షణలకు తావు లేకుండా నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆంధ్ర ఎస్సై కె.సితారాం తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు జి.టి.పేట మెంటాడ పిట్టాడ జక్కువ చల్లపేట గుర్ల గ్రామాల్లో నిప్రజలు, యువకులు 2024 వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలికే వేడుకలను పరిమితికి లోబడి చేసుకోవాలన్నారు. రోడ్లపై కేక్ కటింగ్ పూర్తిగా నిషేధించామని, డీజే లాంటి భారీ శబ్దాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు, మద్యం దుకాణాలు, వ్యాపార సంస్థలు నిర్ణీత సమయానికి మూసివేయాలన్నారు. అనుమతులు లేని ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది పెడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. 31వ తేదీ సాయంత్రం నుంచి చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ కొనసాగిస్తామన్నారు. బైక్ రేసులు, త్రిబుల్ రైడింగ్, మైనర్లు రైడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మద్యం మత్తులో ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చరాదన్నారు. ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి వరకు 30 యాక్ట్ అమలులో ఉంటుందని ఎవరైనా హద్దు మీరితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పిల్లలను నూతన సంవత్సర వేడుకల పేరుతో బయటకు పంపద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అందరూ సంతోషంగా ఉండాలి అని కోరారు.

## మన తెలంగాణ కాల సూచిక ఆవిష్కరణ




**బెజ్జూరు:డిసెంబర్ 31**
: కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండ లకేంద్ర దంలో మన తెలంగాణ 2025 ఆంగ్ల నూతన సంవత్సర కాలసూచికను ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో గౌరీ శంకర్ లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన తెలంగాణ దినపత్రిక ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్న మన తెలంగాణ దినపత్రికకు, పత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఎంపీడీవో గౌరీ శంకర్ మాట్లాడుతూ మన తెలంగాణ దినపత్రిక సమాజ శ్రేయస్సుకు పాటుపడే విధంగా పక్షపాత ధోరణి లేకుండా వాస్తవాలు వెలుగులోకి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ విలేకరి బెనికి దామోదర్, ఏఎస్ఐ మోహన్ నాయక్, మండల పాత్రికేయులు జే. శ్రీనివాస్, జావిద్ అలీ ఖాన్, జి. శ్రీనివాస్, కుమ్మరి లింగయ్య, ఆదివాసి మండల అధ్యక్షులు పెద్దల సంతోష్, స్థానికులు తంగడిపల్లి నీలేష్, ఉమ్మెర లింగయ్య లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగపూరి కరుణాకర్ రావు



**గుర్రంపోడు: డిసెంబర్:31 :**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగపూడి కర్ణాకర్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ ప్రజలు ఈ కొత్త సంవత్సరంలో తలపెట్టిన పనులు, పంటలు విజయవంతం కావాలని అందరూ ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ముందుకు సాగిపోవాలని కోరుకుంటూ వికేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగ పూరి కరుణాకర్ రావు.

## బీమా కోరేగావ్ విజయదివాస్ సందర్బంగామధుకర్,యువకులఆధ్వర్యంలో టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

**యువకులు క్రీడలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి**
**గోండ్వానా కోయ ఆదివాసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్**



**పెంచికల్ పేట్ :డిసెంబర్ 31,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం లోని జిల్లెడ గ్రామంలో భీమాకోరెగావ్ విజయ్ దివాస్ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట సతీష్,కార్యదర్శి తలండి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన వాలిబాల్ టోర్నీ విజయవంతంగా ముగిసింది.మూడు రోజులుగా జరిగిన క్రీడా ఉత్సవాల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్నట్టి క్రీడాకారులు ఉత్సవంగా పాల్గొన్నారు.చివరిరోజైన డిసెంబర్ 31 నాడు జిల్లేడలో బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి మంచిర్యాల జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన యువకులు కైవసం చేసుకున్నారు.రెండవ బహుమతి పెంచికల్ పేట్ మండలం జిల్లేడ గ్రామ యువకులు,మూడో బహుమతి మొర్లిగూడ యువకులు కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోండ్వానా కోయ ఆదివాసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్,బండి మహేష్ ,గ్రామ పెద్దలు బహుమతుల ప్రదానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ భీమాకోరెగావ్ పోరాట యోధుల స్ఫూర్తితో యువకులు విద్యార్థులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సామాజిక అవగాహన పెంపొందించుకోవాలని,ప్రతి గ్రామం లో కొరిగవ్ విజయ దివస్ ఉత్సవాలు జరుపుకోవాలని ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై కృషి చేయాలని అన్నారు.
గ్రామ స్థాయి నుంచి క్రమశిక్షణతో సామాజిక,క్రీడా, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ టోర్నమెంట్ నిర్వాహణకు సహకరించిన డా.ఆర్ యస్ ప్రవీణ్ కుమార్,బిట్టి శ్రీనివాస్,మహేష్,కశిపాక రాజు,వెంకటేష్ ,ఎదిగం హన్మంతు , లకు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,సాయి , సుబ్బారావు ,వెంకటేష్,సాగర్ , లక్ష్మణ్, తిరుపతి,విజయ్ ,కరణ్, యోగేష్ ,ఆయా గ్రామాల యువకులతో పాటు వివిధ పార్టీల నేతలు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డయాగ్నస్టిక్ సెంటర్లు మరియు ప్రైవేటు ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవాలని

**ప్రజా సంఘాలు డివైఎఫ్ఐ, కేవిపీఎఫ్,సిఐటియు ఆధ్వ ర్యంలో జిల్లా వైద్యశాఖ కార్యాలయం సుప్రెండెంట్ షాఫికు వినతిపత్రం సమ ర్పించారు**



**ఆసిఫాబాద్: డిసెంబర్ 31,:**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా డయాగ్నస్టిక్స్ సెంటర్ లు ప్రైవేటు ఆసుపత్రిల లో ఎలాంటి ధరల పట్టిక లేకుండా ఇష్టను రాజ్యాంగ అమాయక మైన ప్రజల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా హన్సరి ప్రైవేటు ఆసుపత్రిలో అర్హతలు లేకుండా డాక్టర్లని నియమించుకొని రోగులకు వైద్యం చేస్తున్నారు రోగులు చాలా ఇబ్బంది పడు తున్నారు.ఈ ఆసుపత్రి పై తనిఖీలు నిర్వహించి పూర్తి విచారణ జరిపించాలని అదేవిధంగా సాయినాథ్ డయాగ్నస్టిక్ సెంటర్ లో ధరల పట్టిక లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనివల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతు న్నది వీటిపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డివైఎఫ్ ఐ,కెవిపిఎస్,సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్యశాఖ కార్యాలయం సూపరిడెంట్ షఫీకు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సూపరిన్డెంట్ షఫీ త్వరలో పూర్తి విచా రణ జరిపి అయా ఆసుపత్రిలపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టికనంద్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, ప్రజా సంఘాల నాయకులు శ్రీకాంత్,డివైఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు : డిసెంబర్:31 :**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం బిఆర్ఎస్ గ్రామ ప్రజలకు నాయ కులకు కార్యకర్తలకు బిఆర్ఎస్ మండల అధ్య క్షులు నాగులవంచ తిరుపతిరావు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగ ళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్రంపోడు మండ లంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మండల ప్రజ లు గడిచిపోయిన 2024 తీపి మరియు చేదు జ్ఞాపకాలను వదిలేసి 2025 నూతన సంవత్సరంలో కొత్త ఆశలతో ఆశయాలతో ముందుకు వెళ్లాలని, తాము తలపెట్టిన కార్యక్రమాలు విజయం సాధించి అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలియజేశారు.

## కొత్త సంవత్సరం వేళ అపశృత

**ఘోర రోడ్డు ప్రమాదం,అదుపు తప్పి ఇద్దరు మృతి**



**బెజ్జూర్ :డిసెంబర్ 31, :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం ఇప్పలగూడ గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో ద్విచక్ర వాహనం పై ముగ్గురు యువకులు వెళుతున్న క్రమంలో అదుపు తప్పి కింద పడడంతో ఇద్దరు మృతి చెందగా ఒకరికీ తీవ్ర గాయాలు అయి పరిస్థితి విషమంగా ఉండడంతో గమనించిన స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. వివరాలలోకి వెళ్తే దిందా గ్రామానికి చెందిన సాయి కుమార్, మొగవెల్లి గ్రామానికి చెందిన ఆత్రం షణ్ముఖ మృతి చెందగా ఇప్పలగూడ గ్రామానికి చెందిన నైతం అరుణ్ కు తీవ్ర గాయాలతో ఆంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వికారాబాద్ జిల్లా లో అధికార పార్టీ - ప్రతిపక్ష నేతల మధ్య ఘర్షణ - పలువురికి తీవ్ర గాయాలు

- గాయాల పాలైన క్షేత్రగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**వికారాబాద్** : ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని. ఒకరిపై మరొకరు రాళ్లు, కట్టెలు, కారంపొడితో దాడికి పాల్పడ్డారు. ఈ ఘర్షణలో ఎనిమిది మందికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలం గుండాల్ ?తండాలో చోటుచేసుకుంది. కథనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, తండాలో ఇంద్రమ్మ ఇళ్ల సర్వే నిర్వహించే తరుణంలో ఓ ఇంటి దగ్గర సర్వే చేస్తుండగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే కాంగ్రెస్ వాళ్లకు మాత్రమేనా ఇల్లు లేని నిజమైన అర్హులకు ఇవ్వరా?' అంటూ,అక్కడికి వచ్చిన కొంతమంది బీఆర్ఎస్? కార్యకర్తలు 'అని పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యను అని ప్రశ్నించారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని ప్రతి ఇంటిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించడం జరుగుతుంది. ఈ సర్వేలో అర్హులను మాత్రమే గుర్తించి వారికి మాత్రమే ఇల్లు మంజూరు చేస్తారు. అని వారికి సమాధానంతో సర్ది చెప్పారు. ఈ క్రమంలోనే అక్కడికి వచ్చిన కాంగ్రెస్ బడా నాయకులు,?కార్యకర్తలు,ఇట్టి విషయంలో జోక్యం చేసుకొని ఓన్లీ కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయి మీకు ఇచ్చే ప్రసక్తే లేదంటూ బీఆర్ఎస్? కార్యకర్తలను దురుసుగా ప్రవర్తించడంతో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి దాడి చేసుకున్నారు. ఈ దాడి పై ఆదివారం నాడే కాంగ్రెస్ పార్టీ నాయకులపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు దోమ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంలో తాండ పెద్దలు జోక్యం చేసుకొని దాడికి పాల్పడిన వారిని పిలిపించి మాట్లాడదామని సోమవారం పంచాయతీ పెట్టారు. తాండ పెద్దల మాటలు గౌరవించి బీఆర్ఎస్ నాయకులు పంచాయతీకి రాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకపోవడంతో గాయాల పాలైన బిఆర్ఎస్ నాయకులకు కుటుంబాలకు చెందిన మహిళలు దాడికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్ల దగ్గరికి వెళ్లి దాడి చేసి పంచాయతీకి రాకపోతే ఎలా వారిని అడిగిన మహిళలపై కాంగ్రెస్ పార్టీ మహిళలు దాడికి పాల్పడుతున్న విషయం తెలుసుకొని ఇందులో మగవారు జోక్యం చేసుకోవడంతో ఒకరిపై ఒకరు కళ్ళల్లో కారంపొడి చల్లుతూ కట్టెలు రాళ్లతో దారుణంగా దాడికి పాల్పడ్డారు. ఈ సమాచారం అందుకున్న దోమ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసుకు సంబంధించి వివరణ సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

## జనాభా ప్రతిపదికన వారి 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని - అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బి.ఎం.పి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్



**వికారాబాద్** : భారతదేశంలో కుల గణన చేపట్టి జనాభా ప్రతిపదికన 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసిన భారత్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గట్యా నాయక్,భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, మంగళవారం భారత్ ముక్తి మోర్చా ఆర్ పి వి ఎం ఓ బి సి మోర్చా, బి ఎం ఎం ఆధ్వర్యంలో జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రపతికి విన్నవిస్తూ రాసిన వినతి పత్రాన్ని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1931 నుండి 2024 వరకు దేశంలో సగభాగం ఉన్న బీసీలకు కులగనన చేయకపోవడాన్ని ఖండిస్తూ డిసెంబర్ 31న దేశమంతటా బంధు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈవీఎంల ద్వారా పీపుల్ రిప్రజెంటేటివ్ యాక్టు 1951 కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని డ్రస్ట్ పట్టించే కుట్రలో భాగంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 8 2013 న ఈవీఎం మిషన్లను రద్దు చేయాలన సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సుప్రీంకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ఓటు హక్కును కాపాడాలని కోరారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచ్చితంగా వాక్యాలు చెయ్యడానికి వ్యతిరేకంగా దేశం లో అశాంతి కలిగి ఉన్నది రాష్ట్రపతి కేంద్ర హోం మంత్రి పై రాజ్యాంగబద్ధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యమ ను ఓటు హక్కును కాపాడాలని వారు న్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్,బీఎంపీ పార్టీ మండల నాయకులు ఎం రవీందర్ నాయక్, బాబ్య నాయక్,భరత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్,బివి ఏం జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, కొర్ర బాలకృష్ణ నాయక్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సమాచార హక్కు రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు



**అచ్చంపేట :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంతోజీ లక్ష్మయ్య జన్మదిన వేడుకలు అచ్చంపేట పట్టణంలోని బాలసదనంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలసదనంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంతోజి లక్ష్మయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు...

# చౌటుప్పల్ వైద్యశాలలో సూపరింటెండెంట్ పదవి వదులుకోవటం ఆ వైద్యురాలికి ఇష్టం ఉండదు

## - డాక్టర్ రాజగోపాల్



**నల్గొండ :** ప్రభుత్వ వైద్యశాలలో రహస్య కెమెరాలు పెట్టింది అనడంలో ఎలాంటి వాస్తవం లేదని, హాస్పిటల్ నందు 9 సీసీ కెమెరాలు ఉన్నాయని, హాస్పిటల్ లో ఏ విషయం జరిగినా మేము సీసీ కెమెరాల ద్వారా తిరిగి పర్యవేక్షించడం జరుగుతుందని, అది అందరి రక్షణ కోసం అమరచినదే తప్ప, ఎవరిని కించపరచడం కోసమో, ఇబ్బంది పెట్టడం కోసమో అమర్చినవి కావని.కొంత మంది సూపర్డెంట్ గా నేను ఆ బాధ్యతలో ఉండడం జీర్ణించుకోలేక నాపై వైద్యాధికారులకు ఉన్నవి, లేనివి కల్పించి చెప్పడం తమ పనిగా పెట్టుకుని నన్ను సస్పెన్షన్ కు గురిచేశారని డాక్టర్ రాజగోపాల్ స్పష్టం చేశారు. చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్చార్జి సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజగోపాల్ హాస్పిటల్లో రహస్య కెమెరాలు అమర్చారని వైద్య విధాన పరిషత్ కమిషనర్ సి సి ఏ రూల్స్ ప్రకారం సోమవారం డాక్టర్ రాజగోపాల్ ని సస్పెండ్ చేయడం జరిగింది. దీనికిగాను మంగళవారం డాక్టర్ రాజగోపాల్ పత్రికా ప్రకటన ద్వారా వివరణ ఇస్తూ.. నేను జనవరి 11, 2024 సంవత్సరంలో ప్రమోషన్ మీద చౌటుప్పల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ సర్జన్ గా, గైనకాలజిస్ట్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నేను పేషంట్ల పక్షాన గాని నాతోటి డాక్టర్ల పక్షాన గాని,వైద్య సిబ్బందితో గాని ఎప్పుడు ఏ విధమైన విభేదాలు లేవని తెలిపారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల గతంలో పనిచేసిన సూపరిండెంట్ బాధ్యతలను కమిషనర్ నాకు 7/10/2024 రోజున బాధ్యతలు అప్ప చెప్పడం జరిగిందని అన్నారు. నేను సూపరిండెంట్ పదవి స్వీకరించినప్పటి నుంచి సూపరిండెంట్ పదవి వదులుకోవాలని నాపైన విపరీతమైన ఒత్తిడి ఉన్నదని, హాస్పిటల్ విధినిర్వహణలో కూడా నాకు వారు సహకరించకపోగా, గత సూపరిండెంట్ నాపైన తప్పుడు ఆరోపణలు చేస్తూ డాక్టర్ శిల్ప తో ఏ విధంగా నైనా నన్ను ఇక్కడి నుంచి పంపించాలని ఉద్దేశంతో డిసెంబర్ 5వ తారీఖు నాడు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో నామీద క్రిమినల్ కేసునమోదు చేసిందని తెలిపారు.

అయితే అప్పటినుంచి నేను నా సూపరిండెంట్ గదిని కూడా లోపల నుండి అందరికీ అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ ఎంట్రీ లో ఉన్న ఆరోగ్యశ్రీ రూమ్ లోకి నా టేబుల్, చైర్ మార్చుకోవడం జరిగిందని, ఆ తర్వాత ఆ రూమ్ లో పర్యవేక్షణ కోసం సీసీ కెమెరా కూడా మార్చడం జరిగిందని, హాస్పిటల్ నందు 9 సీసీ కెమెరాలు ఉన్నాయని, హాస్పిటల్ లో ఏ విషయం జరిగినా మేము సీసీ కెమెరాల ద్వారా తిరిగి పర్యవేక్షించడం జరుగుతుందని, అది అందరి రక్షణ కోసం అమరచినదే తప్ప, ఎవరిని కించపరచడం కోసమో, ఇబ్బంది పెట్టడం కోసమో అమర్చినవి కావని, అలా అనుకుంటే పోస్ట్ ఆపరేటివ్ వార్డులో కూడా సీసీ కెమెరా ఉందని, ఆఫీస్ సూపరిండెంట్ గదిలో కూడా సీసీ కెమెరా ఉందని, వీటిని ఎప్పుడు ఎవరు ప్రశ్నించలేదనిఅన్నారు. ఎంక్వయిరీ జరుగుతున్న రోజు ఎదురుగానే సీసీ కెమెరా ఉన్న విషయం వచ్చిన అధికారులు అందరూ చూడడంతోపాటు,దాన్లో రికార్డు అయిన మెమరీ కార్డు ను వచ్చిన డాక్టర్ రాజేంద్రనాథ్ ప్రసాద్, వారి ఆఫీస్ స్టాఫ్ రవి, సంపత్ లు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. నేను మొబైల్ ఫోన్లో చూసానని చెప్పడం వాస్తవం కాదని ఎందుకంటే ఆ ఎంక్వయిరీ జరుగుతున్నప్పుడు నేను కూడా అక్కడే ఉన్నానని నాకు అప్పగించినటువంటి క్వశ్చన్ బ్యాంక్ ని మరియు విచారణ పత్రాలని ఆఫీసు రూమ్ లో కూర్చుని సీసీ కెమెరా ఎదురుంగానే రాసి ఇంక్వైరీ అధికారులకు అప్పజెప్పడం జరిగిందని, ఎంక్వయిరీ లో ఎవరు ఏమి చెప్పారనేది పారదర్శకంగా విచారించి నిర్ణయం తీసుకోవాల్సింది పోయి, కక్షపూరితంగా సీసీ కెమెరా అనే ఆరోపణతో ఒక దుష్ప్రచారానికి తెర లేపుతూ.. అదే కారణమని చూపిస్తూ సస్పెన్షన్ ఆర్డర్ పంపడం వెనకాల మర్మం ఏందో మీకే అర్థమవుతుందని అన్నారు.

**చౌటుప్పల్ ప్రభుత్వ వైద్యశాలలో**

వైద్యులు సమయపాలన పాటించట్లేదని నేను విధులు నిర్వహించక ముందు చాలా రూమర్స్ ఉన్నాయని,వైద్యం కోసం ఆశతో వస్తున్న ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడం కోసం నేను విధులు నిర్వహిస్తున్న క్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వాళ్లకు విన్నవించుకుంటున్న కూడా దానిని కూడా తోటి వైద్యులను డాక్టర్ రాజగోపాల్ మనస్థాపానికి గురి చేశారని కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని అన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పడం కూడా నేను చేసింది నేరమేనా అని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యశాలకు, వైద్యం కోసం వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న నాపై. ఇంత పగ సాధింపు చర్యలు చేస్తున్న వారి తప్పుడు సమాచారాన్ని వైద్యాధికారులు ఎందుకు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇది కేవలం సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న నా ఒక్కరిపైనే కక్ష సాధింపు చర్యలు తీసుకోవడమే కాదు, మునుముందు వేరే ఏ ఒక్కరైనా కూడా సూపర్ండెంట్ గా విధులు నిర్వహించే వారికి కూడా ఇదే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. నేను ఏ రోజు కూడా చౌటుప్పల్ వైద్యశాలకు సూపర్డెంట్ కావాలని కోరుకోలేదని, వైద్యం కోసం వచ్చే ప్రజలకు సత్వర వైద్యం అందించడమే నా యొక్క ముఖ్య ఉద్దేశంగా పనిచేశానని తెలియజేశారు. నేను సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో ఎలాంటి తప్పులు చేయలేదని, అలాంటి తప్పులు చేయడానికి కూడా నా మనస్సాక్షి ఒప్పుకోదని తెలిపారు. కచ్చితంగా నిజాయితీగా పనిచేసిన నాపై వచ్చిన చెడు ఆరోపణలను నేను ఎదుర్కొంటానని, నేను నిజాయితీగా ఉన్నానని నిరూపించుకుంటానని

స్పష్టం చేశారు. మొత్తం వైద్యశాలలో ఐదుగురు గైనకాలజిస్టులు ఉన్నారని మొత్తం 377 డెలివరీలు నిర్వహించామని తెలిపారు. అందులో 180 డెలివరీలను నేనే చేశానని, డాక్టర్ ఉమా 74 డెలివరీలు చేయగా, డాక్టర్ శిల్ప , 51 డెలివరీలు చేశారని, డాక్టర్ విజయలక్ష్మి 15 డెలివరీలు చేయగా,డాక్టర్ శ్వేత ప్రియాంక 19 డెలివరీలు చేయడంతో పాటు, డాక్టర్ అలివేలు 38 డెలివరీలు చేశారని తెలిపారు. గత సూపర్ండెంట్ హయాంలో కన్నా నేను విధులు తీసుకున్న నుండి ఎక్కువ డెలివరీలు జరిగాయని తెలిపారు. అసలు సిసి కెమెరా ద్వారా తీసుకున్న మెమొరీ కార్డు లో ఏమి ఉందని అధికారులు నిర్ణయించక ముందే, గత సూపరిండెంట్ డి సి హెచ్ ఎస్ తో కుమ్మక్కై నా యొక్క సస్పెన్షన్ కు పై అధికారులతో ప్రభావితం చేసింది. ఇదంతా చూస్తుంటే చౌటుప్పల్ వైద్యశాలలో సూపరిండెంట్ పదవి వదులుకోవటం ఆ వైద్యురాలికి ఇష్టం ఉండదని,ఆ స్థానంలో ఎవరు వచ్చినా ఆమె ఉండనివ్వదని దీనిని బట్టి అర్థమవుతుందని తెలిపారు.

## పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు - విద్యార్థుల ఆరోగ్య సమస్యలను తెలుసుకున్న డాక్టర్ గిరిబాబు



**కన్నాయిగూడెం,డిసెంబర్31**ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల పరిధిలోని దేవదూల లక్ష్మీపురం తుపాకులగూడెం గ్రామాల పాఠశాలల్లో డాక్టర్ గిరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని పిల్లలను పరీక్షించి చిన్న వ్యాధులకు చికిత్స చేసారు డాక్టర్ గిరి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు . చలికాలంలో సాధారణంగా వచ్చే గవద బిళ్ళలు జలుబు దగ్గు జ్వరం వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. ఒకరి నుంచి ఒకరికి ఈ వ్యాధులు వ్యాపించకుండా వ్యాపించకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ లక్ష్మణ్,సబిత మరియు ఆశలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఏరియాలో మెడికల్ క్యాంప్

-వైద్య సదుపాయాలు లేని గ్రామంలో వైద్య సేవలు అందించిన పోలీసులు



**కన్నాయిగూడెం డిసెం బర్31**
ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టలగంగారం గ్రామంలో వైద్య సదుపాయాలు పోలీసులు అందించారు వైద్య సదుపాయాలు లేని ప్రాంతంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీస్ గారు వైద్య సదుపాయాలు అందించాలనే ఆదేశాలతో అనంతరం కన్నాయిగూడెం ఏస్సై ఇనిగాల వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ గిరిబాబు గ్రామంలోని గుత్తికోయ వారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారి ఆరోగ్య సమస్యల్ని గుర్తించి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి,తగిన మాత్రలు,సిరప్ లు, అందజేస్తూ వ్యాధులు రాకుండా ఉండే సూచనలు ఇచ్చారు అనంతరం కన్నాయిగూడెం పోలీసులకి ,మెడికల్ ఆఫీసర్స్ కి తుపాకులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టలగంగారం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యులు, సివిల్ పోలీస్ సిబ్బంది,సీఆర్పీఎఫ్ పోలీసులు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన స్థానిక ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి

**పూడూరు మండల ప్రతినిధి**

పూడూరు మండల పరిధిలో వివిధ గ్రామాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చినాయి వాటిని ఈరోజు పరిగి స్థానిక ఎమ్మెల్యే ఇంటిదగ్గర నిర్వహించిన కార్యక్రమంలో''''' సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి పూడూరు మండలం నిజాంపేట్ మేడిపల్లి మరియు వివిధ గ్రామానికి చెందిన. 30 మందికి రావడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం జరిగింది వీటిని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎవరికి ఏమి జరిగినా



అనారోగ్యంగా ఉన్న మన రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రాగానే అనారోగ్యానికి పెద్దపీట వేయడం జరిగింది. రాష్ట్రంలో ఎవరికి ఏమి జరిగిన అనారోగ్యంతో ఉన్నవాళ్లు హాస్పిటల్లో 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అంటే ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అందించవలసిన మంచి సువర్ణ అవకాశాన్ని అనారోగ్యంతో వినియోగించుకోవాలని చెప్తున్నాను. ఎక్కడైనా ప్రైవేట్ హాస్పిటల్లో ఇలా సీఎం రిలీఫ్ ఫండ్ రాలేదు అనుకున్న వారు మా దగ్గరికి తీసుకు వస్తే దాని పరిశీలించి త్వరగా వచ్చేటట్టు చేస్తామని చెప్తున్నాను.

ఈ కార్యక్రమంలో పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్ వికారాబాద్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ వికారాబాద్ జిల్లా యువజన అధ్యక్షుడు పూడూరు మండల్ సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి వివిధ గ్రామాల వాళ్లు పాల్గొనడం జరిగింది.

## దల్లేవాల్‌కు వైద్య సాయం

**న్యూఢిల్లీ,డిసెంబర్31:** రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మిందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# ది ఐస్ బాక్స్ మర్డర్స్.. నేటికీ మిస్టరీగానే!

ఉన్మాద చర్యలు ఎప్పుడూ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేస్తాయి. నిర్ఘాంతపోయే నిజాలతో గజగజా వణికిస్తాయి. నెత్తుటిధారలతో చరిత్ర పేజీలను తడిపేస్తాయి. ఆ జాబితాలోనివే అమెరికాలోనే అతి భయంకరమైన ఐస్ బాక్స్ మర్డర్స్. సుమారు 56 ఏళ్లు దాటినా నేటికీ తేలని ఆ కథేంటో ఈ వారం మిస్టరీలో చూద్దాం. 1965, జూన్ 23.. చార్ల్స్ ఫ్రెడరిక్ రోజర్స్ అనే పేరు అమెరికా మొత్తం మారుమోగిన రోజు. అతడి ఫొటోలు నాటి పత్రికల మొదటి పేజీల్లో పడ్డాయి. మోస్ట్ పాపులర్‌గా కాదు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌గా. అసలు ఎవరీ రోజర్స్.. అతడు చేసిన నేరమేంటీ?ఫ్రెడ్ క్రిస్టోఫర్, మరియా ఎడ్వినా.. దంపతులకు 1921 డిసెంబర్ 30న జన్మించాడు రోజర్స్. 1942 నాటికి హ్యూస్టన్ విశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యునైటెడ్ స్టేట్స్ నేవీలో పైలట్‌గా ఉంటూనే.. నేవల్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో గుఢచారిగానూ పనిచేశాడు. యుద్ధం తర్వాత తొమ్మిదేళ్ల పాటు షెల్ ఆయిల్‌కు భూకంప శాస్త్రవేత్త గా సేవలందించాడు. 1957లో ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ఆ ఉద్యోగాన్ని వదిలేశాడు. 'రోజర్స్ ఏడు భాషలను అనర్గళంగా మాట్లాగలడు. చాలా తెలివైనవాడు. చమురు, బంగారం వెలికి తియ్యడంలో ప్రత్యేకమైన ప్రతిభ ఉంది అతడికి' అనేది అతడి సన్నిహితుల మాట. 1963 తర్వాత రోజర్స్ నిరుద్యోగిగానే ఉన్నాడు. హ్యూస్టన్ లోని మాంట్రోస్ పరిసరాల్లో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులతో కలిసి జీవించేవాడు. అయితే తెల్లవారకముందే వెళ్లి.. అర్ధరాత్రికి తిరిగి వచ్చే రోజర్స్ అక్కడే ఉంటున్నాడనే విషయం చుట్టుపక్కల వాళ్లక్కూడా పెద్దగా తెలియదు.

ఏళ్లు గడిచాయి.. : 1965, జూన్ 23న ఫ్రెడ్ మేనల్లుడు మార్విన్.. ఆందోళనగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లాడు. గత కొన్ని రోజులుగా తన అత్తా, మామ(ఫ్రెడ్, మరియా)ల నుంచి ఎలాంటి సమాచారం లేదని, ఫోన్ చేస్తే ఎత్తడం లేదని, ఇంటికి వెళ్తే తాళాలు వేసి ఉన్నాయని.. అసలే ముసలివాళ్లు.. ఏదైనా ప్రమాదంలో ఉన్నారేమోనని అనుమానంగా ఉందని, తక్షణమే వెతకాలని కోరాడు.దాంతో హ్యూస్టన్ పోలీసులు రంగంలోని దిగారు. మార్విన్‌ని తీసుకుని మాంట్రోస్ పరిసరాల్లో ఉన్న ఫ్రెడ్ ఇంటికి బయలుదేరారు సోదా చెయ్యడానికి. తలుపుమూసి ఉండటం చూసి.. బలవంతంగా తెరిచారు. తలుపు తీస్తే లోపలంతా సాధారణంగా ఉంది. ఎక్కడా ఏ అలికిడీ లేదు.



డైనింగ్ టేబుల్ మీద ఏవో వంటకాలు కనిపించాయి. చుట్టూ చూశారు పోలీసులు. ఒక్కొక్కరూ ఒక్కో గది వెతికారు. ఎక్కడా ఏమీ అసాధరణమైనవి కంటపడలేదు.మనుషులూ కనిపించలేదు. అందులో ఒక పోలీస్ ఆఫీసర్‌కి ఓ అనుమానం వచ్చింది. 'ఈ ఇంట్లో ఎన్నిరోజులుగా మనుషులు ఉండటం లేదు? రోజువారి అసవరాల కోసం ఏమైనా తెచ్చి పెట్టుకుంటున్నారా లేదా?' అనుకుంటూ ఫ్రిజ్ ఓపెన్ చేసి చూశాడు. ఫ్రిజ్ నిండా శుభ్రంగా కడిగిపెట్టిన మాంసం కనిపించింది. అడివి దున్న మాంసం కాబోలు అనుకుని తలుపు వెయ్యబోతుంటే.. కింద ఉండే ట్రాన్స్‌పరెంట్ కూరగాయల టబ్‌లో రెండు మనిషి తలలు కనిపించాయి. అవి ఎవరివో కాదు.. ఫ్రెడ్, మరియాలవే.

ఫ్రిజ్ డోర్ తీసిన ఆఫీసర్ నుంచి ఒక గావుకేక వినిపించింది. మిగిలిన వాళ్లు అతడి దగ్గరకు పరుగుతీశారు. అక్కడ పరిస్థితి చూసి గజగజా వణికారు. టాయిలెట్ ఫ్లష్ దగ్గర.. ఆ దంపతుల అవయవాలు తొలగించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. అవశేషాలు దొరికాయి. రోజర్స్ గదిలో రక్తంతో తడిసిన రంపాన్ని బయటికి తీశారు. అయితే ఆ రోజు నుంచి రోజర్స్ కనిపించలేదు. అసలు ఎక్కడున్నాడో ఈ ప్రపంచానికి తెలియలేదు. నేరం చేసింది ఎవరు? కన్నకొడుకే తల్లిదండ్రులను ఇంత కిరాతకంగా కడతేర్చాడా? అనే వార్తలు యావత్ అమెరికా వ్యాపించాయి. అంతకు రెండు రోజుల ముందే ఫ్రెడ్ దంపతులు హత్యకు గురైనట్లు రిపోర్ట్‌లు వచ్చాయి. రెండు రోజుల ముందంటే జూన్ 20న ఈ ఘోరం జరిగింది. అంటే ఆ రోజు ఫాదర్స్ డే కావడంతో ఈ వార్త మరింత సంచలనం అయ్యింది.శవపరీక్షల్లో ఫ్రెడ్(81), మారియా(72)లని తలపై సుత్తితో కొట్టి చంపినట్లు తేలింది. చనిపోయిన తర్వాతే ఫ్రెడ్ కాళ్లు, జననాంగాలు తొలగించారని, మారియా శరీరానికి నిప్పు పెట్టి, మిగిలింది ఫ్రిజ్‌లో దాచిపెట్టారని వెల్లడైంది. అయితే రోజర్స్.. సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజన్సీ(సి.ఐ.ఏ)కి సంబంధించిన ఏజెంట్ అని.. మెక్సికో నగరంలో 'లీ హార్వే ఓస్వాల్డ్'గా చలామణీ అయ్యాడని.. చార్ల్స్ హారెల్సన్, ప్రెసిడెంట్ జాన్ ఎఫ్. కెన్నెడీల హత్యల్లో నిందితుడని, అతడి రహస్యాలు తెలుసుకున్నందుకే తల్లిదండ్రులను చంపేశాడని.. కథలు కథలుగా రాశారు కొందరు ఔత్సాహిక రచయితలు. అయితే ఈ వాదనను పలువురు విచారణాధికారులు కొట్టిపారేశారు.రోజర్స్ కోసం గాలింపు చర్యలు ఎంత ముమ్మరం చేసినా ఫలితం లేకపోయింది. చివరికి 1975లో ఈ కేసు విచారిస్తున్న న్యాయమూర్తి.. చట్టప్రకారం రోజర్స్ చనిపోయాడని ప్రకటించడంతో ఈ కేసు అధికారికంగా ముగిసింది. కోల్డ్ కేసుల సరసన చేరిపోయింది. ఫోరెన్సిక్ అకౌంటెంట్ హ్యూస్టన్, అతడి భార్య మార్తా ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారు. రోజర్స్ తల్లిదండ్రులను హత్య చేసిన తరవాత తను కూడా హొండురాస్ అనే ప్రాంతంలో హత్యకు గురయ్యాడని, సీ.ఐ.ఏ సిబ్బందితో అతడికి సన్నిహిత సంబంధాలు ఉండేవని నిర్ధారించారు. మరోవైపు ఫ్రెడ్ దగ్గర పని చేసే తోటమాలి మాటల ప్రకారం.. రోజర్స్ ఎప్పుడూ తల్లిదండ్రులను ఏడిపిస్తూనే ఉండేవాడని, దుర్భాషలాడి బాధపెట్టేవాడని.. జూదం, దొంగతనం అంటూ చట్టవిరుద్ధమైన పనులకు తెగబడేవాడని, చాలా సార్లు ఫ్రెడ్ దగ్గర డబ్బులు దొంగలించాడని చెప్పాడు. అంతేకాదు రోజర్స్ ముందే ప్లాన్ చేసుకుని తల్లిదండ్రుల్ని చంపి ఉంటాడని, ఎవరో నమ్మకమైన స్నేహితుల సాయంతోనే దొరక్కుండా తప్పించుకోగలిగాడని, చివరికి హొండురాస్‌లో మైనర్ల వేతనాల వివాదంలో హత్యకు గురయ్యి ఉంటాడని అభిప్రాయపడ్డాడు. ఇదే కథనాన్ని బేస్ చేసుకుని 'ది ఐస్ బాక్స్ మర్డర్స్' అనే పుస్తకం కూడా వచ్చింది. అయితే అన్ని అనుమానాలు, అంచనాలే కానీ అసలు ఏం జరిగిందో చెప్పేవాళ్లు లేకపోవడంతో ఈ కేసు నేటికీ మిస్టరీగానే మిగిలిపోయింది.

## పసిబిడ్డకు సీసాతో పాలు పడుతున్నారా?

సాధ్యమైనంత వరకు బిడ్డకు తల్లిపాలే పట్టాలి. నిజానికి అవే చాలా మంచివి. అయితే తల్లికి పాలు పడని సందర్భాల్లో మాత్రం పోత పాలు ఇవ్వవచ్చు. ఇవి రెండు రకాలుగా ఉంటాయి.

పాడి పశువుల పాలు : ఆవు, గేదె, మేక వంటి పాడి పశువుల పాలు ఇవ్వవచ్చు.

డబ్బా పాలు : పిల్లల కోసం ఉద్దేశించి అమ్మే పాల పౌడర్‌ను ఉపయోగించి కలిసి ఇచ్చేవి. పాడి పశువుల పాలైనా లేదా డబ్బాపాలైనా సీసా సహాయంతో ఇస్తారు. ఇలా సీసాతో పాలు పట్టాల్సివచ్చినప్పుడు పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలివి...

ముందుగా సీసాను, పాల పీకను సబ్బు నీళ్లతో శుభ్రంగా కడగాలి.

పాల సీసాను పదినిమిషాల పాటు మరిగే నీళ్లలో ఉంచాలి. అలాగే పాల పీకను కనీసం రెండు నిమిషాల పాటు వెడి నీళ్లలో మరగనివ్వాలి.

బిడ్డకు పాలు పట్టే సమయంలో సరైన విధంగా పట్టాలి.

అంటే బిడ్డను ఒళ్లో పడుకోబెట్టి పాలు ఇవ్వాలి. అలాగే.. పాలు పట్టాక బిడ్డను వెంటనే పడుకోబెట్టకూడదు.

పాలు పట్టగానే బిడ్డను మొదట భుజంపై వేసుకుని నెమ్మదిగా తట్టాలి. ఇలా తేన్పు వచ్చే వరకు తట్టాలి.

సీసాలో పాలు తాగించే సమయంలో ఒకసారి తాగాక మిగిలిన పాలను తప్పక పారబోయాలి.

బిడ్డ నిద్రపోయే సమయంలో పాలు తాగించకూడదు.

## ఇదే అతి పె..ద్ద.. గోల్డ్ మైనింగ్!
### ఏటా లక్షల కిలోల బంగారం తవ్వుతారట..

నెవాడా గోల్డ్ మైనింగ్: బంగారానికి పసిడి, సువర్ణం, సురభి, కాంచనం, హిరణ్యం.. వంటి అనేక పేర్లున్నాయి. ఏ పేరుతో పిలిచినా పుత్తడి లోహం మాత్రం చాలా విలువైనది. అంత విలువైన బంగారంతో తయారుచేసిన కనకాభరణాలంటే మోజు పడనివారంటూ ఉండరేమో! బంగారం ఆకర్షణీయంగా ఉండటమేకాకుండా విలువకూడా అదే స్థాయిలో ఉం టుంది. ఇక మనదేశంలో ఐతే బంగారాన్నిఏకంగా ఆస్తిగా భావి స్తారు. ఇంత విలువైన బంగారం గనుల నుంచి లభ్యమౌతుందనే విషయం అందరికీ తెలిసిందే. ఐతే ప్రపంచంలోనే అత్యధికం బంగారం ఏక్కడ లభ్యమౌతుంది? అక్కడ ఎంత బంగారం వెలికితీస్తున్నారో? దాని విలువ ఎంతుంటుందో?.. ఎప్పుడైనా ఆలోచించారా! ఆ విశేషాలు మీ కోసం..



అతిపెద్ద గోల్డ్ మైన్.. ప్రపంచదేశాలకు ఎగుమతి..ప్రపంచవ్యాప్తంగా ఎన్నో గనుల నుంచి బంగారం లభ్యమవుతున్నా.. అత్యధిక బంగారాన్ని మాత్రం నెవాడా బంగారం గని నుంచే లభ్యమవుతుంది. ఎందుకంటే ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ మైన్. అమెరికాలోని నెవాడా సిటీలో ఈ బంగారం గని ఉంది. ఈ బంగారం గని సంవత్సరానికి లక్షల కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచంలోని అన్ని దేశాలకు ఇక్కడి నుంచి బంగారం ఎగుమతి అవుతుంది. అంటే ఈ బంగారం గని ద్వారా ఏటా ఎన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుందో అంచనా వేయండి.ఇప్పటివరకు ఎంత బంగారం తవ్వారంటే..వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా ఆధారంగా 'స్టాటిస్టా' రూపొందించిన జాబితా ప్రకారం నెవాడా బంగారం గని నుంచి ప్రతీ ఏట 1 లక్ష 70 వేల కిలోల వరకు బంగారం తవ్వబడుతుంది. దాదాపుగా ఆరు వందల కోట్ల రూపాయల విలువైన బంగారం ఎగుమతి అవుతుందట. 1835 నుండి 2017 వరకు నెవాడా దాదాపుగా 20,59,31,000 ట్రాయ్ ఔన్సుల బంగారాన్ని ఉత్పత్తి చేసిందని ఆ నివేదిక వెల్లడించింది. ఇంకో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. మొత్తం ప్రపంచ జనాభాలో 5 శాతం ఇక్కడే ఉన్నారని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. ఏదిఏమైనా పసుపు రంగులో మెరిసిపోయే బంగారం చూడటానికే కాదు... దాని విశేషాలు వినడానికి కూడా చాలా గమ్మత్తుగా ఉ?న్నాయి కదా!!



# పత్తిలో లాభదాయకంగా అంతర పంటల సాగు

**3 ఎకరాల్లో పత్తి సాళ్ల మధ్య కంది, పెసర, వేరుశనగ, మిరప, ఉల్లితో పాటు కూరగాయల ప్రకృతి సాగు**

**30 క్వింటాళ్ల పత్తితోపాటు 4 క్వింటాళ్ల పెసలు, 4 క్వింటాళ్ల కందులు, 1 క్వింటా వేరుశనగ, కూరగాయల దిగుబడి**

**మూడెకరాలకు పెట్టుబడి రూ. 50 వేలు, నికరాదాయం రూ. 2.6 లక్షలు సన్నకారు రైతు మహేశ్వరరెడ్డి విజయగాథ**

తోటి రైతులు రసాయనాలు వాడి కేవలం పత్తిని ఎకరానికి 8 క్వింటాళ్లు పండిస్తుంటే.. వీరంరెడ్డి మహేశ్వరరెడ్డి (43) అనే రైతు ప్రకృతి వ్యవసాయంలో 10 క్వింటాళ్ల పత్తితో పాటు అదనంగా కూరగాయలు, పప్పుధాన్యాలను సాగు చేస్తూ అధిక దిగుబడి, అధిక నికరాదాయం పొందటంతోపాటు తెలివిగా భూసారాన్ని కూడా పెంచుకుంటున్నారు. కర్నూలు జిల్లా గూడూరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన ఆయన పదో తరగతి తర్వాత వ్యవసాయాన్ని వృత్తిగా చేపట్టారు. తమ మూడెకరాల వర్షాధార రేగడి భూమిలో రసాయనిక వ్యవసాయానికి స్వస్తి చెప్పి, ఐదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ విశేషంగా రాణిస్తున్నారు. మహేశ్వరరెడ్డి పొలం ప్రకృతి వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంగా మారిపోయింది. తరచూ 'పొలంబడి' నిర్వహిస్తున్నారు. మొదట ఏడాది ఒక ఎకరంలో పత్తితోపాటు జొన్న, శనగ అంతర పంటలుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేశారు. ఈ ఏడాది 3 ఎకరాల భూమిలో 8 బీటీ పత్తి సాళ్లకు 1 కంది సాలు వేశారు. సాళ్ల మధ్య 3.5 అడుగుల దూరం ఉంటుంది. అంతర పంటలుగా వేరుశనగ, కంది,పెసర, మిరప, ఉల్లి, సొర. బీర, బెండ. గోంగూరు, పాలకూర, చుక్కకూర సాగు చేశారు. పెంచుకుంటున్న నాటు ఆవు పేడ, మూత్రంతో ద్రవ, ఘన జీవామృతాలను, కషాయాలను తయారు చేసుకొని వాడుతున్నారు. పత్తి ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటా పత్తి రూ. 8 వేలకు గ్రామంలోనే అమ్ముతున్నారు. పత్తి ద్వారా రూ. 2.40 లక్షల వరకు ఆదాయం వస్తోంది. 4 క్వింటాళ్ల పెసర దిగుబడి వచ్చింది. క్వింటా రూ. 8 వేల చొప్పున రూ. 32 వేలకు అమ్మారు. కంది కాపును బట్టి నాలుగు క్వింటాళ్ల కందులు అవుతాయని, రూ. 25 వేల వరకు ఆదాయం రావచ్చని రైతు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ, మిరప కాయలు, కూరగాయలు, ఆకుకూరల ద్వారా మరో రూ.10 వేల వరకు ఆదాయం వచ్చింది. మహేశ్వరరెడ్డితో పాటు తల్లి, భార్య కూడా రోజూ పని చేస్తారు. పత్తి తీతకు తప్ప కూలీలను పిలవరు. మూడు ఎకరాలకు కలిపి రూ. 50 వేల వరకు పెట్టుబడి అయ్యింది. రూ. 3.10 లక్షల ఆదాయంలో రూ. 2.60 లక్షల నికరాదాయం పొందటం విశేషం. సాధారణంగా పత్తి పంట పూర్తి అయిన తర్వాత కట్టెను కాల్చివేస్తారు. మహేశ్వరరెడ్డి ట్రాక్టర్‌కు అమర్చిన యంత్రం ద్వారా పత్తి కట్టెను 2 అంగుళాల ముక్కలుగా చేసి నేలపై ఆచ్ఛాదనగా వేస్తున్నారు. ఆ తర్వాత దుక్కి చేసినప్పుడు అవి భూమిలో కలిసి కుళ్లి పొలానికి సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతున్నాయి. ప్రతి ఏటా ఎకరాకు 400 కిలోల ఘన జీవామృతం వినియోగిస్తారు. 15 రోజులకోసారి ఎకరానికి 500 లీటర్ల ద్రవ జీవామృతం పోస్తున్నారు. పత్తి కట్టె, ఘన, ద్రవ జీవామృతాలే భూమిని సారవంతం చేస్తూ సిరులు కురిపిస్తున్నాయని మహేశ్వరరెడ్డి సంతోషంగా చెబుతున్నారు. పంటలకు చీడపీడలు, పురుగుల బెడదను తగ్గించుకునేందుకు ఖర్చు లేని సమగ్ర సస్య రక్షణ మార్గాలు అనుసరిస్తుండటం విశేషం. పసుపు, తెలుపు, నీలం జిగురు అట్టలు ఎకరాకు 10–15 వరకు వినియోగిస్తున్నారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేశారు. పంగల కర్రలు పాతడం వల్ల వాటిపై పక్షులు వాలి పురుగులను తినేస్తున్నాయి. పొలం చుట్టూ మూడు వరుసలు ఎర పంటగా జొన్న వేశారు. అప్పుడప్పుడూ వేప గింజల కషాయలు, నీమాస్త్రం ఉపయోగిస్తుండటం వల్ల చీడపీడల బెడద లేకుండా పోయింది. పత్తి వంటి వాణిజ్య పంటను సైతం తక్కువ ఖర్చుతో సాగు చేస్తూ స్థిరంగా నికరాదాయం పెంచుకోవచ్చని నిరూపిస్తున్న మహేశ్వరరెడ్డి ఆదర్శ ప్రాయుడు. – జి.శ్రీనివాసులు, కర్నూలు (అగ్రికల్చర్)



**దిగుబడితోపాటు నికరాదాయమూ ఎక్కువే!**

ప్రకృతి వ్యవసాయం మొదటి రెండేళ్లు దిగుబడి అంతంత మాత్రంగానే ఉన్నా తర్వాత మెరుగైంది. పత్తిలో అంతర పంటలు చాలా రకాలు వేస్తున్నాం. కుటుంబం అంతా పని చేస్తాం. కూరగాయలు, పప్పులు కూడా పండించుకొని తింటున్నాం. గత ఏడాది కాలం కలసి వచ్చి ఎకరానికి 14 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చింది. ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావటంతో జూలైలో విత్తటం వల్ల పత్తి ఎకరాకు సగటున 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అయితే, ఈ ఏడాది పత్తి ధర బాగుండటం వల్ల ఆదాయం బాగుంది.కెమికల్ వాడనందున పెసరకు మంచి రేటు వచ్చింది. మూడెకరాలకు రూ. 2.60 లక్షల వరకు నికరాదాయం వచ్చింది. భూసారం పెరిగింది. మట్టి మెత్తబడింది. కొద్ది పాటి వర్షం పడినా చాలా రోజుల పాటు బెట్టకు రాకుండా తేమ నిలుస్తోంది. రసాయనాలు వాడే మిగతా రైతులు ఒక్క పత్తి పంటే వేస్తారు. వారికి ఖర్చు నా కన్నా రూ.5–6 వేలు ఎక్కువే అయ్యింది. ఎకరాకు 8 క్వింటాళ్ల పత్తి పండింది. ప్రకృతి వ్యవసాయం నా కుటుంబానికి ఎంతో సంతోషాన్నిస్తోంది. వి.మహేశ్వరరెడ్డి (99488 43247), పెంచికలపాడు, గూడూరు మం., కర్నూలు జిల్లా


**ఎఫ్.పి.ఓ.ల ఆదాయ మార్గాలపై ఆన్‌లైన్ శిక్షణ**

రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్.పి.ఓ.ల) పుస్తక నిర్వహణ, ఆదాయ మార్గాలపై ఎఫ్.పి.ఓ.ల నిర్వాహకులకు సికింద్రాబాద్‌కు చెందిన వాటర్ లైవ్‌లీహుడ్ ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనుంది. 2022 జనవరి 28, 29 తేదీల్లో ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న ఈ శిక్షణ పొందగోరే వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఫీజు, తదితర వివరాలకు.. ఫోన్: 93988 81341, వాట్సప్: 99124 22572.

**18న పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ**

పుట్టగొడుగుల పెంపకంపై ఈ నెల 18 (శనివారం) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట దగ్గర గల నాగరత్నం నాయుడు వ్యవసాయ క్షేత్రంలో రైతునేస్తం ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనుంది. రాజమండ్రికి చెందిన ప్రముఖ పుట్టగొడుగుల రైతు కొప్పుల శ్రీలక్ష్మి శిక్షణ ఇస్తారు. ముందుగా పేర్లు నమోదు చేయించుకోవాలి. ఫీజు, రిజిస్ట్రేషన్ తదితర వివరాలకు 98493 12629, 70939 73999.

## చీమల రక్తం అందుకే ఎర్రగా ఉండదట..!



చురుక్ మని కుట్టి పుసుక్కున జారుకునే చీమలను... ఒక్కోసారి దొరకపుచ్చుకుని కసితీర నలిపి అవతలేస్తాం కూడా!! కానీ మనుషుల రక్తం తాగే చీమల్లో కూడా రక్తం ఉంటుందా? ఒకవేళ ఉంటే ఏ రంగులో ఉంటుంది? ఇలాంటి అనుమానాలు ఎప్పుడైనా వచ్చాయా? మీ ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో..చీమల్లో రక్తం ఉంటుంది. ఐతే అది ఎరుపు రంగులోకాకుండా పసుపు పచ్చరంగులో ఉంటుంది. దీనిని హేమోలింఫ్ అని అంటారు. మిడతలు, నత్తల వంటి వర్టిబ్రేట్స్ (వెన్నెముక ఉండే జంతువులు – సకశేరుకాలు)లో ఈ విధమైన రక్తం ఉంటుంది. ఈ ద్రవంలో ఎర్ర రక్తకణాలు లేకపోవటం వల్ల తెల్లగా కనిపిస్తుంది. చీమలు వంటి ఇతర కీటకాల్లో అమైనో యాసిడ్స్ అధికంగా ఉండటమే అందుకు కారణమట.వీటి రక్త ప్రసరణ వ్యవస్థ కూడా భిన్నంగా ఉంటుంది. మనుషుల్లో రక్తం సిరలు, ధమనుల్లో ప్రవహిస్తుంది. ఐతే కీటకాల్లో మాత్రం ధమనులు ఉండవు కానీ శరీరమంతా స్వేచ్ఛగా ఏ దిశలోనైనా రక్తం ప్రవహిస్తుంది. అందువల్లనే చీమలు ఎటువంటి వాతావరణంలోనైనా సులభంగా జీవించగలవు. ఎర్ర రక్త కణాల్లో హిమోగ్లోబిన్ ఉన్నట్లే, హిమోలింఫ్ లోపల హిమోసైనిన్ ఉంటుంది.రక్తం – హిమోలింఫ్ మధ్య గుమనించదగిన ముఖ్యమైన వ్యత్యాసం ఏమిటంటే.. మనుషుల్లోనైతే రక్తం ద్వారా ఆక్సిజన్ శరీరం అంతటా వ్యాపిస్తుంది. కీటకాల్లో ఉండే హేమోలింఫ్ ఆక్సిజన్‌ను శరీరం అంతటా వ్యాపింపచేయదు. వీటి శరీరాలకు స్పిరాకిల్స్ అని పిలువబడే చిన్న చిన్న రంధ్రాల ద్వారా శ్వాస తీసుకుంటాయి. ఈ రంధ్రాలు ఎర్ర రక్త కణాలతో పనిలేకుండా నేరుగా క్రిమి అవయవాలకు ఆక్సిజన్ చేరవేస్తుంటాయి.

## తక్కువ ప్యాకేజీ.. జమ్మూ కశ్మీర్ వెళ్లొస్తారా..?




**హైదరాబాద్:** పర్యాటకులకు స్వర్గధామమైన జమ్మూ కశ్మీర్ తిరిగి ద్వారాలు తెరుచుకుందని, కోవిడ్ అనంతరం అన్ని పర్యాటకుల ప్యాకేజీలను పునరుద్ధరించినట్లు జమ్మూ కశ్మీర్ పర్యాటక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అన్సుల్ హఖ్ చిస్తి తెలిపారు. పర్యాటక రంగంపై ఆధారపడిన జమ్మూ కశ్మీర్ 95 శాతం కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తయిందని, కోవిడ్ అనంతరం పునరుద్ధరించిన ప్యాకేజీల్లో ఇప్పటి వరకు పర్యాటకులు సందర్శించలేకపోయిన అనేక ప్రాంతాలు ఉన్నాయని ఆయన తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజౌరి, జమ్మూ టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ సీఈవో వివేక్ పూరీతో కలిసి పాల్గొన్నారు.రానున్న మూడు నెలల్లో 75 వేడుకలను జమ్మూ కశ్మీర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పర్యాటకులకు భద్రత, రక్షణ ఉంటుందని, భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా పర్యటించవచ్చని చెప్పారు. తెలుగు సినిమా షూటింగ్‌ల కోసం జమ్మూ, కశ్మీర్, లేహ్, లద్దాక్ తదితర ప్రాంతాల్లో అద్భుతమైన పర్యాటక స్థలాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం తగ్గింపు ధరలతో ప్యాకేజీలను అందజేస్తోందన్నారు. సాజిద్ కిర్మాని, వాల్మీకి హరికృష్ణ పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జైస్వాల్ ఔట్.. దద్దరిల్లిన స్టేడియం.. ‘బాహుబలి’ని తలపించే సీన్



బాక్సింగ్ డే టెస్ట్‌లో టీమిండియా ఓటమి అటు ఆటగాళ్లతో పాటు ఇటు అభిమానులను కూడా తీవ్రంగా నిరాశపర్చింది. యశస్వి జైస్వాల్-రిషబ్ పంత్ ఎంత పోరాడినా భారత్‌ను కాపాడలేకపోయారు. సాలిడ్ డిఫెన్స్‌తో గోడ కట్టినా దాన్ని కంగారూలు బ్రేక్ చేశారు. ఆఖర్లో వాషింగ్టన్ సుందర్ కూడా వికెట్లకు అడ్డంగా నిలబడిపోయాడు. కానీ ఆసీస్ ఫైట్ చేసిన విధానానికి అతడూ తలొగ్గక తప్పలేదు. ఇంకో అరగంట సేపు పోరాడి ఉంటే మ్యాచ్ డ్రా అయ్యేది. కానీ అది సాధ్యం కాలేదు. గెలిచి తీరాలనే కమిన్స్ సేన సంకల్పానికి మెన్ ఇన్ బ్లూ సరెండర్ అవక తప్పలేదు. అయితే ఈ టెస్ట్ ఆఖరి రోజు జరిగిన ఓ ఇంట్రెస్టింగ్ సీన్‌కు సంబంధించిన వీడియో కాస్త ఆలస్యంగా బయటకు వచ్చింది.మెల్‌బోర్న్ టెస్ట్ ఆఖరి రోజు యశస్వి జైస్వాల్ ఔటైన సమయంలో స్టేడియం దద్దరిల్లింది. అక్కడి భారత అభిమానులు అతడు నాటౌట్ అంటూ రచ్చ రచ్చ చేశారు. జైస్వాల్.. జైస్వాల్.. అంటూ గట్టిగా అరిచారు. ఎలా ఔట్ ఇస్తారంటూ గోల గోల చేశారు. భారత ఓపెనర్ ఔటై డ్రెస్సింగ్ రూమ్ దిశగా నడుస్తూ వెళ్తున్న సమయంలో ఫ్యాన్స్ చేసిన రచ్చ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రభాస్ డబుల్ బ్లాక్‌బస్టర్ మూవీ ‘బాహుబలి 2’ ఇంటర్వెల్ సీన్‌ను ఇది తలపించింది. అందులో బాహుబలి అనే నేను.. అని రెబల్ స్టార్ డైలాగ్ చెప్పగానే అక్కడి ప్రజలు బాహుబలి జయహో అంటూ గట్టిగా అరుస్తూ ఆ ప్రాంగణం దద్దరిల్లేలా చేస్తారు. నిన్నటి మ్యాచ్‌లో జైస్వాల్ ఔట్ టైమ్‌లో ఇదే రిపీట్ అయింది.జైస్వాల్ ఔటైన తీరుపై కాంట్రవర్సీ చెలరేగింది. ప్యాట్ కమిన్స్ వేసిన బంతిని అతడు హుక్ చేయడానికి ప్రయత్నించగా.. బాల్ గ్లౌవ్స్‌ను రాసుకున్నట్లుగా వెళ్లి కీపర్ అలెక్స్ క్యారీ చేతుల్లో వెళ్లి పడింది. క్యాచ్ కోసం కంగారూ ప్లేయర్లు అప్పీల్ చేయగా.. అంపైర్ జోయల్ విల్సన్ తిరస్కరించాడు. దీంతో డీఆర్ఎస్ తీసుకున్నారు. బాల్ గ్లౌవ్స్‌ను తాకినట్లు స్నికో చూపించలేదు. ఔట్ అనేందుకు స్పష్టమైన ఆధారాలు లేవు. అయినా థర్డ్ అంపైర్ సైకిత్ షర్ఫుద్దౌలా జైస్వాల్‌ను ఔట్‌గా డిక్లేర్ చేశాడు. బాల్ పక్కకు వెళ్లినట్లు కనిపించడంతో అతడు ఈ డెసిషన్ తీసుకున్నాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఫ్యాన్స్.. చీటర్స్ అంటూ గట్టిగా అరిచారు. వాళ్ల గోల, అరుపులతో మొత్తం స్టేడియం దద్దరిల్లింది. జైస్వాల్ నామస్మరణతో మార్మోగింది.

# తెలుగోడ్ని నమ్మని రోహిత్.. పాపం సెంచరీ కొట్టినా..



బాక్సింగ్ డే టెస్ట్‌లో టీమిండియా పోరాడినా అనుకున్నది సాధించలేకపోయింది. ఎంత ఫైట్ చేసినా మ్యాచ్‌ను డ్రా చేయలేకపోయింది. ఆఖరి రోజు చివరి సెషన్ వరకు ఆస్ట్రేలియాను నిలువరించిన భారత్.. ఆ తర్వాత మాత్రం చేతులెత్తేసింది. ఇంకో గంట సేపు పోరాడితే మ్యాచ్ డ్రా అయ్యేది. అది దాదాపుగా గెలుపుతో సమానంగా మారేది. కానీ కీలక సమయాల్లో రిషబ్ పంత్ (104 బంతుల్లో 30), యశస్వి జైస్వాల్ (208 బంతుల్లో 84) ఔట్ అవడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. వీళ్లిద్దరూ ఇంకొంచెం సేపు ఆడి ఉంటే రిజల్ట్ మరోలా ఉండేది. అయితే టీమిండియా ఓటమికి ఈ జోడీ నిష్క్రమణతో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ తీసుకున్న ఓ నిర్ణయం కూడా కారణమని చెప్పాలి. అదేంటో ఇప్పుడు చూద్దాం..ఇంకేం చేస్తే నమ్ముతారు?మెల్‌బోర్న్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో మెరిశాడు నితీష్ కుమార్ రెడ్డి. 189 బంతుల్లో 114 పరుగుల విలువైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. 8వ నంబర్‌లో బ్యాటింగ్‌కు దిగిన తెలుగోడు.. వాషింగ్టన్ సుందర్ (162 బంతుల్లో 50)తో కలసి 127 పరుగులు జోడించాడు. ఈ పార్ట్‌నర్‌షిప్ లేకపోతే మ్యాచ్ మూడ్రోజులకే ముగిసేది. అలాంటి సూపర్బ్ నాక్‌తో కంగారూలకు వణుకు పుట్టించిన నితీష్‌ను రోహిత్ నమ్మలేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో తెలుగోడ్ని కాదని స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను 5వ స్థానంలో బ్యాటింగ్‌కు దింపాడు. ఇదే భారత్ కొంపముంచింది. జడ్డూకు బదులు నితీష్‌ను పంపి ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.నితీష్‌కు దక్కని ప్రమోషన్ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన జడేజా.. పేసర్ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఒకవేళ జడ్డూ కంటే ముందు నితీష్ బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే.. బోలాండ్‌ను మరింత దీటుగా ఎదుర్కొనేవాడు. బోలాండ్ బౌలింగ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అతడు భారీగా పరుగులు చేశాడు. బోలాండ్‌ను ఎదుర్కొని సెట్ అయి ఉంటే మిగతా బౌలర్లనూ అతడు ఆటాడుకునేవాడు. అంతగా టచ్‌లో లేని జడ్డూను కాస్త వెనక్కి పంపి ఉంటే బాగుండేది. కానీ జడ్డూ అలా వెళ్లి ఇలా ఔటై వచ్చేయడంతో నితీష్ పూర్తి డిఫెన్సివ్ మోడ్‌లోకి వెళ్లిపోవడం, ప్రెజర్ ఎక్కువవడంతో మరో వికెట్ పడింది. సెంచరీ బాదిన నితీష్‌తో పాటు సాలిడ్ డిఫెన్స్‌తో గోడలా నిలబడుతున్న సుందర్‌ను బ్యాటింగ్‌లో ప్రమోట్ చేసి.. జడ్డూను కిందకు పంపి ఉంటే ఈ పరిస్థితే వచ్చేది కాదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రోహిత్ బ్యాటర్‌గానే కాదు.. ప్రణాళికలు వేసి, అమలు చేయాల్సిన సారథిగానూ ఫెయిల్ అయ్యాడనే విమర్శలు వస్తున్నాయి. ఈ ఓటమికి అతడు పూర్తి బాధ్యత తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# కంగారూ ‘పంచ్’బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ బాక్సింగ్ డే టెస్టులో భారత జట్టుకు ఘోరపరాభవం ఎదురైంది



సోమవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన ఏకంగా 184 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఫలితంగా ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు సిరీసలో.లక్ష్యం 340 పరుగులు.. 92 ఓవర్లు.. 11 మంది ఆటగాళ్లు. ఇదీ ఆఖరిరోజు సోమవారం భారత్ ముందున్న పరిస్థితి. ఈ స్థితిలో విజయమో.. లేదంటే డ్రా కోసమో జట్టు ఆడుతుందని అంతా ఆశించారు. కానీ మెల్‌బోర్న్ మైదానంలో జరిగింది వేరు. ముందురోజు ఆసీస్ టెయిలెండర్లు చూపిన తెగువ కూడా భారత బ్యాటర్లలో కనిపించలేదు. జైస్వాల్, పంత్ మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగా, అండగా నిలవాల్సిన రోహిత్, విరాట్ సహా అంతా విఫలమయ్యారు. 34 రన్స్‌కే చివరి 7 వికెట్లను పడగొట్టి ఆసీస్ బౌలర్లు తమ జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు.మెల్‌బోర్న్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ బాక్సింగ్ డే టెస్టులో భారత జట్టుకు ఘోరపరాభవం ఎదురైంది. సోమవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన ఏకంగా 184 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఫలితంగా ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు సిరీసలో 2-1తో ఆధిక్యం సాధించింది. ఆఖరిదైన సిడ్నీ టెస్టు జనవరి 3 నుంచి జరుగుతుంది. 340 పరుగుల ఛేదనలో ఆఖరి రోజు బరిలోకి దిగిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (84), పంత్ (30) నాలుగో వికెట్‌కు 88 పరుగులు జోడించారు. వీరిద్దరు మినహా మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కమిన్స్, బోలాండ్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి. లియోన్ 2 వికెట్లు తీశాడు. అంతకుముందు ఆసీస్ ఆఖరి రోజు పది బంతులే ఆడి రెండో ఇన్నింగ్స్‌ను 234 పరుగుల వద్ద ముగించింది. బుమ్రాకు 5, సిరాజ్‌కు 3 వికెట్లు లభించాయి. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474, భారత్ 369 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.స్వాల్-పంత్ మినహా..: భారీ ఛేదనలో మూడు సెషన్ల ఆట ఉండడంతో డ్రా కోసమైనా భారత ఆటగాళ్లు పోరాడతారనిపించింది. కానీ జైస్వాల్-పంత్ భాగస్వామ్యం మినహా చెప్పుకోవడానికేమీ లేకపోయింది. ఆరంభంలో క్రీజులో ఉన్నంతసేపు కెప్టెన్ రోహిత్ (9) చక్కటి డిఫెన్స్‌ను ప్రదర్శించాడు. కానీ 17వ ఓవర్‌లో కమిన్స్ డబుల్ ఝలక్ ఇచ్చాడు. అతడి ఫుల్లర్ బాల్‌ను ఫ్లిక్ చేయబోయిన రోహిత్ గల్లీలో వికెట్‌ను సమర్పించుకోగా, రాహుల్ ఓ అద్భుత బంతికి డకౌటయ్యాడు. ఇక అండగా నిలుస్తాడనుకున్న విరాట్ కోహ్లీ (5) లంచ్ బ్రేక్‌కు ముందు మరోసారి ఆఫ్‌సైడ్ ఆవల బంతిని ఆడి పెవిలియన్ చేరాడు. దీంతో 33/3 స్కోరుతో జట్టు కష్టాల్లో పడింది. కానీ రెండో సెషన్‌ను జైస్వాల్-పంత్ జోడీ జాగ్రత్తగా ఆడి వికెట్‌ను కోల్పోకుండా ముగించింది. వీరిద్దరు ఆసీసను దీటుగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా పంత్ ఓపికగా క్రీజులో పాతుకుపోయాడు. తన సహజశైలిని పక్కనబెట్టి వికెట్ కాపాడుకునే ప్రయత్నం చేశాడు. అటు జైస్వాల్ అర్ధసెంచరీని పూర్తి చేసుకోవడంతో ఈ సెషన్‌ను జట్టు 112/3తో ముగించింది.పేకమేడలా..: రెండు సెషన్ల ఆటను చూస్తే భారత్ ఫర్వాలేదనే స్థితిలో కనిపించింది. ఆఖరి సెషన్‌లో మరో 38 ఓవర్ల ఆట మిగిలి ఉండగా చేతిలో 7 వికెట్లున్నాయి. ఈ దశలో డ్రా ఖాయమనిపించింది. కానీ ఇలాంటి కీలక స్థితిలో పంత్ నిర్లక్ష్యపు షాట్ కొంపముం చింది. హెడ్ ఓవర్‌లో భారీ షాట్ ఆడిన పంత్ బౌండరీ లైన్ వద్ద మార్ష్‌కు చిక్కాడు. అంతే.. ఈ వికెట్ తర్వాత ఆసీస్ బౌలర్లు ఒకరి తర్వాత మరొకరిని పెవిలియన్‌కు క్యూ కట్టించారు. ఓవైపు సుందర్ (5 నాటౌట్) ఓపిగ్గా ఆడినా చివర్లో అతడికి సహకారం కరువైంది.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) క్యారీ (బి) కమిన్స్ 84బీ రోహిత్ (సి) మార్ష్ (బి) కమిన్స్ 9బీ రాహుల్ (సి) ఖవాజా (బి) కమిన్స్ 0బీ విరాట్ (సి) ఖవాజా (బి) స్టార్క్ 5బీ పంత్ (సి) మార్ష్ (బి) హెడ్ 30బీ జడేజా (సి) క్యారీ (బి) బోలాండ్ 2బీ నితీశ్ (సి) స్మిత్ (బి) లియోన్ 1బీ సుందర్ (నాటౌట్) 5బీ ఆకాశ్ (సి) హెడ్ (బి) బోలాండ్ 7బీ బుమ్రా (సి) స్మిత్ (బి) బోలాండ్ 0బీ సిరాజ్ (ఎల్బీ) లియోన్ 0బీ ఎక్స్‌ట్రాలు: 12బీ మొత్తం: 79.1 ఓవర్లలో 155 ఆలౌట్. వికెట్ల పతనం: 1-25, 2-25, 3-33, 4-121, 5-127, 6-130, 7-140, 8-150, 9-154, 10-155. బౌలింగ్: స్టార్క్ 16-8-25-1బీ కమిన్స్ 18-5-28-3బీ బోలాండ్ 16-7-39-3బీ మార్ష్ 3-2-2-0బీ లియోన్ 20.1-6-37-2బీ హెడ్ 5-0-14-1బీ లబుషేన్ 1-1-0-0.టమి వేధిస్తోందిఓటమిని జీర్ణించుకోలేక పోతున్నాం. ఓటమి మానసికంగా వేధిస్తోంది. ఆఖరిదాకా పోరాడాలని భావించినా లక్ష్యాన్ని చేరుకోలేకపోయాం. ఆసీస్‌ను 90/6తో కట్టడి చేసినా ఆ తర్వాత పట్టు కోల్పోయాం. ఇక చివరి రోజు 340 పరుగుల ఛేదన సులువు కాదని తెలుసు. మా ప్రణాళికలు ఫలించలేదు. పంత్ కీలక సమయంలో అవుటయ్యాడు.

# మ్యాచ్ పోయినా రివేంజ్ కంప్లీట్.. స్లెడ్జింగ్‌కు భయపడేలా చేశాడుగా..

బాక్సింగ్ డే టెస్ట్‌లో భారత్ ఎంత పోరాడినా మ్యాచ్‌ను డ్రా చేయలేకపోయింది. ఇంకో గంట సేపు పోరాడి ఆడి ఉంటే టీమిండియా సేఫ్ అయ్యేది. కానీ బ్యాటర్ల పొరపాటు, కంగారూల పట్టుదల రిజల్ట్ తారుమారు చేశాయి.బాక్సింగ్ డే టెస్ట్‌లో భారత్ ఎంత పోరాడినా మ్యాచ్‌ను డ్రా చేయలేకపోయింది. ఇంకో గంట సేపు పోరాడి ఆడి ఉంటే టీమిండియా సేఫ్ అయ్యేది. కానీ బ్యాటర్ల పొరపాటు, కంగారూల పట్టుదల రిజల్ట్ తారుమారు చేశాయి. కెప్టెన్ రోహిత్ శర్మ (9), కేఎల్ రాహుల్ (0), విరాట్ కోహ్లీ (5), రవీంద్ర జడేజా (2) ఫెయిల్యూర్ జట్టును తీవ్రంగా నష్టపరిచింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (208 బంతుల్లో 84), రిషబ్ పంత్ (104 బంతుల్లో 30) మాత్రం టీమ్ కోసం క్రీజులో పాతుకుపోయారు. ఆఖరి వరకు ఫైట్ చేశారు. అయితే వాళ్లిద్దరి ఔట్‌తో మ్యాచ్ మన నుంచి చేజారింది. అయితే మ్యాచ్ పోయినా కంగారూల మీద రివేంజ్ మాత్రం కంప్లీట్ అయింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..స్లెడ్జింగ్ అంటే ఆస్ట్రేలియాకు పండుగ. అది వాళ్లకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ఏ జట్టు ఆసీస్ పర్యటనకు వచ్చినా బూతులు, తిట్లతో అవమానించేందుకు, అవతలి జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కంగారూలు ప్రయత్నిస్తుంటారు. ఈ సిరీస్‌లోనూ వాళ్లు అదే కొనసాగిస్తున్నారు. అయితే ఎక్కడికక్కడ దానికి బ్రేకులు వేస్తున్నారు టీమిండియా ప్లేయర్లు. ఆసీస్ ఆటగాళ్లు ఒకటి అంటే మనోళ్లు పది అంటున్నారు. మాటల యుద్ధానికి సై అంటూ కంగారూలకు చుక్కలు చూపిస్తున్నారు. ఇదే క్రమంలో తనను స్లెడ్జ్ చేసిన ఆసీస్‌కు పోయించాడు జైస్వాల్.



శామ్ కోన్స్టాస్, స్టీవ్ స్మిత్, అలెక్స్ క్యారీకి అతడు ఇచ్చిపడేశాడు.ఎందుకు ఓవరాక్షన్?మెల్‌బోర్న్ టెస్ట్ ఆఖరి రోజు భారత్ డ్రా కోసం పోరాడుతోంది. 33 పరుగులకే రోహిత్, కోహ్లీ, రాహుల్ ఔట్ అయినా.. పంత్‌తో కలసి భారత్ ఇన్నింగ్స్‌ను ఆదుకున్నాడు జైస్వాల్. ఫస్ట్ ఓవర్‌లో వచ్చినోడు 70వ ఓవర్ వరకు క్రీజులో పాతుకుపోయాడు. అతడు ఎంతకీ ఔట్ కాకపోవడంతో మ్యాచ్ పోతుందని భావించిన ఆసీస్ ఆటగాళ్లు అతడ్ని టార్గెట్ చేసి స్లెడ్జింగ్‌కు దిగారు. కొత్త కుర్రాడు కోన్స్టాస్ అతడ్ని స్లెడ్జ్ చేస్తూ పదే పదే ఇబ్బంది పెట్టాడు. ఇతర కంగారూ ప్లేయర్లు కూడా అదే పనిగా జైస్వాల్‌ను టార్గెట్ చేసుకున్నారు. దీంతో భారత ఓపెనర్ కోపం పట్టలేకపోయాడు. ఎందుకు ఓవరాక్షన్ చేస్తున్నావ్ అంటూ కోన్స్టాస్‌కు ఇచ్చిపడేశాడు జైస్వాల్. అతడ్ని తిడుతూ వేలు చూపించాడు. దీంతో స్మిత్ కలుగజేసుకోగా.. బ్యాటింగ్ మధ్యలో అతడు ఎందుకు మాట్లాడుతున్నాడు అంటూ సీనియర్ క్రికెటర్ మీదా ఫైర్ అయ్యాడు. ఇలాగే కొనసాగితే జైస్వాల్ అతడ్ని కొట్టేలాగే కనిపించాడు. ఆ తర్వాత లయన్ బౌలింగ్‌లో బాల్‌ను కొట్టగా.. అది వెళ్లి ఆసీస్ ప్లేయర్‌కు గట్టిగా తగిలింది. జైస్వాల్ దెబ్బకు కంగారూ ఆటగాళ్లు మళ్లీ నోరెత్తలేదు. అతడు ఔటై వెళ్లిపోతుంటే హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకున్నారు.

# ఐసీసీ అవార్డుల రేసులో బుమ్రా



**దుబాయ్:** అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో అదరగొడుతున్న భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ ఏడాది ఐసీసీ ఉత్తమ క్రికెటర్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. అలాగే టెస్ట్ క్రికెట్‌లో ఉత్తమ ఆటగాడి పురస్కారానికీ అతడు పోటీపడుతున్నాడు. బుమ్రాతోపాటు ఇంగ్లండ్ బ్యాటర్ జో రూట్, ఆ దేశానికే చెందిన యువ ఆటగాడు హ్యారీ బ్రూక్, ఆస్ట్రేలియా హార్డ్ హిట్టర్ ట్రావిస్ హెడ్ ‘క్రికెట్ ఆఫ్ ద ఇయర్’ అవార్డు రేసులో నిలిచారు. ఇక..బుమ్రా, శ్రీలంక ఆల్‌రౌండర్ కమిందు మెండిస్, రూట్, బ్రూక్ ఐసీసీ టెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో పోటీ పడుతున్నాడు. ఇంకా భారత్ నుంచి మంధాన (మహిళల వన్డేలు), అర్ష్‌దీప్ సింగ్ (పురుషుల టీ20లు), శ్రేయాంక పాటిల్ (వర్ధమాన క్రికెటర్) కూడా ఐసీసీ పురస్కారాలకు అయ్యారు.

# విజయ్ హజారే ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసం.. 96 బంతుల్లో 170 పరుగులు..!



టీమిండియా యువ కెరటం అభిషేక్ శర్మ విజయ్ హజారే ట్రోఫీలో విధ్వంసం సృష్టించాడు. పంజాబ్‌కు కెప్టెన్‌గా కొనసాగుతున్న శర్మ సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో సంచలన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం బంతుల్లోనే శతకొట్టాడు. మ్యాచ్‌లో 96 బంతుల్లో 170 పరుగుల భారీ స్కోరు చేశాడు. ఇందులో ఎనిమిది సిక్సర్స్, 22 ఫోర్లు ఉన్నాయి. 177.80 స్ట్రయిక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. మరో పంజాబ్ ఆటగాడు ప్రభ్‌సిమ్రాన్ సింగ్ సైతం 95 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇద్దరు పంజాబ్ బ్యాటర్స్ బ్యాటింగ్ విధ్వంసంతో పంజాబ్ జట్టు 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 424 పరుగులు భారీ స్కోర్‌ను సాధించింది. ప్రభ్ సిమ్రాన్ సింగ్, అభిషేక్ శర్మ ఇద్దరు కలిసి 298 పరుగుల రికార్డు ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు చేశారు.విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం కాగా.. 2022లో బెంగాల్‌కు చెందిన సుదీప్-అభిమన్యు ఈశ్వరన్ 298 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన సౌరాష్ట్ర సైతం ధాటిగానే బ్యాటింగ్‌ను ప్రారంభించింది.

చివరకు 367 పరుగులకే ఆలౌటైంది. ఇదిలా ఉండగా.. అభిషేక్ శర్మ ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం విధితమే. గత సీజన్‌లో ఓపెనర్‌గా వచ్చి భారీ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత టీమిండియా టీ20 జట్టులో కూడా చోటు దక్కింది. ప్రస్తుతం యువ ఆటగాడికి మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ మెంటార్‌గా ఉన్నాడు. యూవీ మార్గదర్శకత్వంలో అభిషేక్ రాణిస్తున్నాడు.

# బెస్ట్ వుమెన్ క్రికెటర్స్ నామినేషన్స్‌ని ప్రకటించిన ఐసీసీ.. టీమిండియా నుంచి ఒక్కరికీ చోటు దక్కలే..!

అంతర్జాతీయ క్రికెట్ మండలి 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ వుమెన్స్ క్రికెటర్స్ నామినేషన్ జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఒక్క ఇండియన్ వుమెన్ క్రికెటర్ సైతం చోటు దక్కించుకోలేకపోయింది. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు, న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కెర్, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ పేర్లు ఉన్నాయి. టీమిండియా తరఫున స్మృతి మంధాన ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. అయినా కూడా బెస్ట్ ప్లేయర్‌గా అవార్డుకు నామినేట్ కాలేకపోయింది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు చాలాకాలంగా చాలాకాలంగా బ్యాట్‌తో అద్భుతాలు చేస్తుందని ఐసీసీ పేర్కొంది. ఐసీసీ వుమెన్స్ ర్యాకింగ్స్‌లో వన్డేలతో పాటు టీ20ల్లోనూ బ్యాట్స్‌వుమెన్, ఆల్ రౌండర్స్‌లో టాప్-10 ప్లేయర్లలో చమరి కొనసాగుతున్నది. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటుతుంది. ఆమె ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు 30 వికెట్లు పడగొట్టింది.ఈ ఏడాది మహిళా క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన క్రీడాకారిణిగా చమరి తన స్థానాన్ని నిలుపుకున్నది. చమరి తొమ్మిది వన్డేల్లో 65.42 సగటుతో 458 పరుగులు చేసి, తొమ్మిది వికెట్లు పడగొట్టింది. 21 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 720 పరుగులు చేసి.. 21 వికెట్లు తీసింది. అమేలియా కెర్ తన అద్భుతమైన ఆటతీరుతో ఇక న్యూజిలాండ్ వుమెన్స్ టీమ్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలుపవడంతో కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్డ్ వన్డేలతో పాటు టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా పనులు చేసి బెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో నిలిచింది. వోల్వార్డ్ 12 వన్డేల్లో 87.12 సగటుతో 697 పరుగులు చేసింది.



# తనవల్లే ఆ అవకాశం వచ్చిందంటూ.. సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది.'బేబీ జాన్' చిత్రం



'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డాననిఅయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి తెలిపింది.

# బాలయ్య అన్‌స్టాపబుల్ సెట్‌లో రామ్ చరణ్ సందడి..

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే' . ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్‌ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు



నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , దిగ్గజ దర్శకుడు శంకం కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక, నందమూరి బాలకృష్ణ వహిస్తున్నాడు.

# 2025 లక్కీ ఇయర్ వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్

వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా.

ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి.

సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.



# మరో వివాదంలో ఇరుక్కున్న మంచు ఫ్యామిలీ.. సోషల్‌మీడియాలో

మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను వేటాడటం ఇప్పుడు వైరల్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని అటవీ ప్రాంతంలో మంచు విష్ణు మేనేజర్ కిరణ్ చిట్ట అడవి పందులను వేటాడాడు. వేటాడిన అడవి పందిని ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ బంధించి తీసుకొచ్చాడు. అడవి పందిని వేటాడి తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్, ఎలక్ట్రీషియన్ ప్రసాద్‌పై ఇప్పటికే పలు ఆరోపణలు వచ్చాయని మంచు మనోజ్ తెలిపారు. వారిద్దరి చర్యలను తప్పుబడుతూ పలుమార్లు అభ్యంతరాలు కూడా వ్యక్తం చేశానని చెప్పారు. అయినప్పటికీ వారిద్దరూ పట్టించుకోకుండా ఇలాగే చేశారని చెప్పారు.ఇదిలా ఉంటే మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను బంధించి తీసుకెళు_న్న వీడియోలు ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. వీటిపై నెటిజన్లు చేస్తున్నారు.




# వయసు వ్యత్యాసం ముఖ్యం కాదు

మోహన్‌లాల్ నటించిన 'బరోజ్ త్రీడీ' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా పరిచయమయ్యారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఆయన మాట్లాడారుమోహన్‌లాల్ నటించిన 'బరోజ్ త్రీడీ'చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా పరిచయమయ్యారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఆయన మాట్లాడారు. "ఒక కథకు ఎవరు సరిపోతారనేది నటులు వయసు కంటే వారి నటన ఆధారంగా ఎంచుకుంటారు. హీరోహీరోయిన్స్ మధ్య ఏజ్‌గ్యాప్ ఎక్కువగా ఉండడం ఇప్పటి విషయం కాదు. అది ఎప్పటినుంచో ఇండస్ట్రీలో అలాగే ఉంది. తమిళ, తెలుగు.. ఇలా ఏ భాషలోనైనా ఇది సహజం. నటనకు వయసుతో సంబంధం లేదు. ఆరోగ్యంగా ఉంటే 100 ఏళ్ల వయసులోనూ నటించవచ్చు. ఎలాంటి పాత్రలు ఎంచుకుంటున్నామనేది మన చేతిలోనే ఉంటుంది. అసౌకర్యంగా అనిపించే అవకాశాలను తిరస్కరించడంలో తప్పు లేదు. నేను ఏ విషయంలోనూ ముందస్తు ప్రణాళిక వేసుకోను" అని అన్నారు. బరోజ్ త్రీడీ సినిమా మిశ్రమ స్పందనలకు పరిమితం కావడం గురించి మోహన్‌లాల్ మాట్లాడారు."అన్ని సినిమాలు కేవలం డబ్బు కోసమే తీయరని స్పష్టం చేశారు. "ఇందులో ఎంతో మంది గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేశారు. ఇదొక విభిన్న ప్రయత్నం. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాం. మేము త్రీడీలో మాత్రమే విడుదల చేశాం. 2డీ కూడా విడుదల చేయాలని ఎంతో మంది కోరారు. ప్రజలకు సినిమాటిక్ అనుభూతి ఇవ్వాలంటే కొన్ని సినిమాలను త్రీడీలోనే విడుదల చేయాలి. దీన్ని డబ్బు కోసం తీయలేదు.



# మరో వివాదంలో మోహన్ బాబు

మోహన్ బాబు సిబ్బంది మరో వివాదంలో చిక్కుకున్నారు. జల్‌పల్లి అటవీ ప్రాంతంలో అడవి పందులను మోహన్ బాబు సిబ్బంది వేటాడారు. అడవి పందిని వేటాడి తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్‌పై పలు ఆరోపణలు వచ్చాయి.మోహన్ బాబు సిబ్బంది మరో వివాదంలో చిక్కుకున్నారు. జల్‌పల్లి అటవీ ప్రాంతంలో అడవి పందులను మోహన్ బాబు సిబ్బంది వేటాడారు. అడవి పందిని వేటాది తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. ఎలక్ట్రిషన్ దుర్గాప్రసాద్ అడవి పందిని వేటాడి బంధించి మరీ తీసుకువెళ్లాడు. దీంతో కిరణ్, దుర్గ ప్రసాద్ ఇద్దరి చర్యలను తప్పుపడుతూ మంచి మనోజ్ పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. అడవి పందులను వేటాడొద్దని వారించినప్పటికీ మేనేజర్, ఎలక్ట్రిషన్ పట్టించుకోని పరిస్థితి. మరోవైపు మేనేజర్ కిరణ్ అడవి పందిని వేటాడి తీసుకువెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మోహన్ బాబు వ్యక్తిగత సిబ్బంది జల్‌పల్లి అటవీప్రాంతంలో అడవి పందులను వేటాడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారాయి. మోహన్‌బాబు వద్ద పనిచేసే మేనేజర్ కిరణ్‌పైనే ప్రధాన ఆరోషణలు ఉన్నాయి. అలాగే ఎలక్ట్రిషన్ దుర్గాప్రసాద్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయి. కిరణ్, దుర్గాప్రసాద్ గత కొంతకాలంగా అడవి పందులను వేటాడుతూ వాటి కలేబరాలను తీసుకెళ్తున్న అంశాలపైన ముందు నుంచి కూడా మనోజ్ అభ్యంతరం చెబుతున్నారు. వేటాడవద్దని వారించినప్పటికీ కూడా కిరణ్, దుర్గాప్రసాద్ పట్టించుకోకుండా అడవి పందులను వేటాడుతున్నారని పలుమార్లు వారిని మందలించినట్లు తెలుస్తోంది. వారి చర్యలను తప్పుబడుతూ కిరణ్, దుర్గాప్రసాద్ ఇద్దరికీ కూడా ఫలితం లేదు.




# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్.. న్యూ ఇయర్ వేళ ప్రభాస్ వీడియో మెసేజ్!



న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు.లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

# ఈ ఏడాది ఇదే బెస్ట్ మూవీ.. అమరన్‌పై జాన్వీ కపూర్ రివ్యూ



తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్ నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.




Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861